

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 24 జనవరి 2026 - పేజీలు 12


## ఎన్నికలప్పుడు అలా ఎన్నికయ్యాక ఇలా

## ఎంపీ సార్... జర దేఖో



"కొత్త సీసాలో పాత సారా" అనే మాట మీరు వినే ఉంటారు. సరుకు పాతదే కానీ సోకు మాత్రం మారిందని దీనర్థం. ఈ వార్తలో సరుకు మట్టి. సోకు ఎమ్మెల్యే కానీ లేక ఆయన గారి బినామీ కానీ కావచ్చు. గత ప్రభుత్వంలో ఆ పార్టీ ఎమ్మెల్యే. ప్రస్తుత ప్రభుత్వంలో ఈ పార్టీ ఎమ్మెల్యే. ఎమ్మెల్యేలు మారారు కానీ... దందా మాత్రం సేమ్ టు సేమ్! ఇదీ... మన పొన్నూరు, తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల మట్టి మాఫియా భాగోతం.

### పొన్నూరు నుంచి వెంగళాయపాలెం వయా తుళ్లూరు వరకు మట్టి దందా..!

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో జరిగే తంతే కదా...? ఇందులో కొత్తేముంది...!? అని ఎవరికైనా సందేహం కలగవచ్చు. తప్పులేదు. ఎందుకంటే అస్తవ్యస్తం అయిపోయిన వ్యవస్థల నడుమ బతుకుతున్న మనకు కూడా నిజమే కదా..! అని అనిపించడం సహజం. అయితే పొన్నూరు ప్రజల్లో రాజకీయ చైతన్యం అధికం. అందుకే ఇప్పుడు వారి నుంచి ఒకటే ప్రశ్న పదే పదే వినిపిస్తుంది.

2లో



## మూడేళ్లలో యూనిట్‌కు రూ.1.19 తగ్గింపుకు చర్యలు

- మూడేళ్లలో యూనిట్ కు రూ.1.19 తగ్గింపుకు చర్యలు
- పెట్టుబడులతో ఆతిథ్యం, పర్యాటక రంగాలకు ఊతం
- విద్యుత్ ఛార్జీల ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమిదే
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

2లో

## జన్మ సార్ధకత చేసుకునే వృత్తి వైద్య వృత్తి

- రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు మాత్రమే నిర్వహించాలి
- భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

2లో

## ప్రభుత్వ సేవలపై పాజిటివ్ పర్సెప్షన్ మరింతగా మెరుగుపరచాలి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రజలకు అందించే ప్రభుత్వ సేవలపై పాజిటివ్ పర్సెప్షన్ మరింతగా మెరుగుపరిచేలా అధికారులు పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి జిల్లా ప్రజా

2లో



## అభివృద్ధి పనుల్లో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికేట్ తప్పనిసరి
- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ చేపట్టే అభివృద్ధి పనుల్లో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు, కాలపరిధి పాటించాలని, ప్రతి పనికి థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికేట్ తప్పనిసరని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. శుక్రవారం ముత్యాలరెడ్డి నగర్, కోదండరామయ్య నగర్, ఇన్నర్ రింగ్ రోడ్, నగరాలులోని పలు ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అందులోనూ సిసి రోడ్లు,

2లో

## జీఎంసీలో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజలకిచ్చిన మాట పై నిలబడే నాయకుడు రాష్ట్ర ఐ.టి శాఖ, విధ్యాశాఖామాత్యులు నారా లోకేష్ అని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి, టి.డి.పి జాతీయప్రదాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మేయర్ ఛాంబర్ లో డిప్యూటి మేయర్ షేక్ సజీలా తో కలిసి కేక్ కట్ చేసి కార్పోరేటర్లకు, అభిమానులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రమంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సంధర్భంగా కేక్

2లో

## ఎన్నికలప్పుడు అలా ఎన్నికయ్యాక ఇలా

# ఎంపీ సార్... జర దేఖో



మొదటి పేజీ తరువాయి

"గత ఎన్నికల సమయంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పొన్నూరులో నిర్వహించిన ప్రచారం సందర్భంగా స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కిలారి రోశయ్యను మట్టి మాఫియా డాన్‌గా అభివర్ణించారు. స్వయంగా ఆయన మట్టి కోసం గుంటలు పెట్టిన ప్రాంతానికి వెళ్లి, "రోశయ్యా... ఇదేనా పొన్నూరులో నువ్వు చేసిన అభివృద్ధి...!?" అని మీడియా ముఖంగా సూటిగా ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత దీనికి అడ్డుకట్ట వేస్తామని హామీ ఇచ్చారు." మట్టి మాఫియా చేసినందుకు అప్పట్లో పొన్నూరు వైసీపీ ఎమ్మెల్యే కిలారికి నాటి సీఎం జగన్ ఎంపీ గాప్రమోషన్ ఇచ్చారాని ఏద్దేవా చేసారు. ఇప్పుడు పొన్నూరు ప్రజల ప్రశ్న కూడా అదే. ఆ హామీ ఏమైందని?

✦ అధికారం చేతులు మారింది. ఎమ్మెల్యేలూ మారిపోయారు. పెమ్మసాని ఎంపీగా గెలిచారు.. కేంద్ర మంత్రి కూడా అయ్యారు. కానీ... ఆయన ఆనాడు పొన్నూరు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మాత్రం నేటికీ నెరవేరలేదు. సరే దాన్నలా ఉంచుదాం! ఎందుకంటే తమరిప్పుడు కేంద్ర మంత్రి. అటు ఢిల్లీలో చక్రం తిప్పీ.. తిప్పీ.. గుంటూరు వచ్చే సరికే అలసిపోవడం సహజం. కాబట్టి పొన్నూరు దాకా వెళ్ళి ఆ గుంటల వ్యవహారం ఏంటో చూడమని అడగడం కూడా భావ్యం కాదు. మరి గుంటూరు నగరానికి కూతవేటు దూరంలో ఉన్న చేబ్రోలు మండలంలోనూ, తుళ్లూరు మండలంలిలోనూ అలాగే గుంటూరు రూరల్ మండలంలోని నాయుడు పేట, ఓబుల నాయుడు పాలెం, వెంగళాయపాలెంలో ఇలా అనేక చోట్ల యధేచ్ఛగా మట్టి దోపిడీ సాగుతోందే...! కనీసం ఆ సంగతైనా మీ దృష్టికి వచ్చిందా.. లేదా..? మీ పార్టీకి చెందిన వారే అనుమతులేమీ లేకుండానే పోటీలు పడి, వసూళ్ళ కోసం ప్రైవేటు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి మరీ వెంగళాయపాలెంతో పాటు అనేక చోట్ల ఇప్పటికే 30 నుంచి 50 అడుగుల మేర మట్టిని దోచేసి పుడమి తల్లికి పుట్టెడు శోకాన్ని మిగుల్చుతున్నారు. ప్రాణాపాయ పరిస్థితిని తీసుకొస్తున్నారు. పొలాలకి మేతకు వెళ్లే పశువుల ప్రాణాల మీదకి తెస్తున్నారు.

✦ ఎంపీ సార్... పొన్నూరంటే దూరం కదా అని సరిపెట్టుకున్నాం. ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాలలోనూ, అలాగే ఇది గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం సార్. గుంటూరు పక్కనే ఉంది. పైపెచ్చు మీ సొంత నియోజకవర్గం. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే ఒక లుక్కేయండి. చిత్తశుద్ధా.. చింతకాయ పచ్చడా.. నేను కూడా సోకాల్డ్ రాజకీయ నాయకుడినే అంటారా.. మీ ఇష్టం!!

> పొన్నూరు నియోజకవర్గంలో ఎప్పటిలానే మట్టి మాఫియా తన పని తాను చేసుకుపోతుంది. ఇంకా చెప్పాలంటే గతం కంటే మరింత జోరుగా కూడా ఈ దందా ఇప్పుడు సాగుతోంది. మరి పెమ్మసాని చంద్రశేఖర్ ఎందుకు మౌనం పాటిస్తున్నారు? ఓహో.. తన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే స్వయంగా బినామీలతో దందా నడిపిస్తున్నారని మిన్నకుండి పోయారా...?

# జన్మ సార్థకత చేసుకునే వృత్తి వైద్య వృత్తి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** జన్మ సార్థకత చేసుకునే వృత్తి వైద్య వృత్తి అని, వైద్యులు తమ వద్దకు వచ్చే రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు మాత్రమే నిర్వహించాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం చినకాకాని ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాత్ లాబ్ ను మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నూతనంగా నిర్మించనున్న ఆడిటోరియం భవనానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... 30 మంది ప్రవాస భారతీయ వైద్యుల కృషితో 2001 సెప్టెంబర్ 15న ప్రారంభమైన ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ అంచెలంచెలుగా ఎదగడం అభినందనీయమన్నారు. ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్స్ స్థాపనకు విదేశాల్లో ఉండి ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చిన మహనీయులందరినీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నానన్నారు. అనవసరమైన వివాదాలు పెట్టుకోకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. వైద్యులు రోగులతో ఎక్కువ సమయం సంభాషించి జబ్బు యొక్క పూర్వాపరాలు పూర్తిగా వినాలి అన్నారు. అవసరమైన పరీక్షలు మాత్రమే చేయాలని, అనవసరమైన స్కానింగ్ లు చేయవద్దని సూచించారు. మానవ సేవే మాధవసేవ అనే విషయాన్ని వైద్యులు గ్రహించాలన్నారు. మారుతున్న జీవనశైలి కారణంగా వస్తున్న కొత్త కొత్త వ్యాధులను ఎదుర్కోవడానికి వైద్య విద్యార్థులు నిరంతరం అప్డేట్ కావాలని సూచించారు. వైద్యం అనేది కేవలం వృత్తి మాత్రమే



కాదని,అది సమాజం పట్ల ఒక పెద్ద బాధ్యత అని గుర్తు చేశారు. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ సామాన్యుడికి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ... రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో అత్యాధునిక క్యాత్ ల్యాబ్ ను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు, డీన్ డాక్టర్ లక్ష్మి, మెడికల్ సూపరెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, లీగల్ అడ్వైజర్ గొట్టిపాటి రామకృష్ణ, డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఫణీంద్ర తో ఆటో పలువురు వైద్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడేళ్లలో యూనిట్ కు రూ.1.19 తగ్గింపుకు చర్యలు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా రాబోయే మూడేళ్లలో యూనిట్ ఛార్జీలో రూ.1.19 వరకు తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలూ చేపడుతున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు గల్లా మాధవి, మోహ్మద్ నజీర్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తో కలిసి గుంటూరులో సిగ్నేచర్ కన్వెన్షన్ సెంటర్ ను మంత్రి గొట్టిపాటి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను గాడిలో పెడుతున్నామని వెల్లడించారు. నాణ్యమైన విద్యుత్ తక్కువ ధరలకు అందిస్తే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు వస్తే, ఆతిథ్య, పర్యాటక రంగాలకు ఊతం వస్తుందన్నారు. కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్లతో పాటు అనేక రంగాలలో ఉద్యోగ అవకాశాలూ మెరుగు పడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ యువత భవితకు భరోసా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.19 ఉండేదని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. దీనిలో ఇప్పటికే 29 పైసలు తగ్గించినట్లు తెలిపారు. ఈ తగ్గింపు వలన ఇప్పటికే ఏటా రూ.2,320 కోట్లు ఆదా అవుతుందని చెప్పారు. మరో 90 పైసలు తగ్గింపుకు చర్యలు చేపట్టామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్లలో రూ.5.19 నుంచి రూ.4కు యూనిట్ ఛార్జీ తగ్గించే దిశగా చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. అదే విధంగా 13 పైసలు ట్రూ డౌన్ చేసినట్లు మంత్రి చెప్పారు. భారత దేశ చరిత్రలో విద్యుత్ ఛార్జీలను ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమిదే అన్నారు. సీఎంతో పాటు ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కూడా దావోస్ పర్యటనల వంటి వివిధ కార్యక్రమాల ద్వారా., దేశ విదేశాల నుంచి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా కృషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు పారిశ్రామికవేత్తలు, వ్యాపారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

మొదటి పేజీ తరువాయి

డ్రైన్ల నిర్మాణ సమయాల్లో ఎమినిటి కార్యదర్శి అక్కడే ఉండి, నాణ్యతా ప్రమాణాల మేరకు పనులు జరిగేలా, క్యూరింగ్ చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కాంట్రాక్టర్లు నిర్దేశిత నిబందనల మేరకు పనులు చేయాలన్నారు. నూతన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ సమయాలకు ముందే విద్యుత్ స్తంభాలు లేదా ఏమైనా అడ్డంకులు ఉంటే షిఫ్ట్ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం లాడ్జి సెంటర్ లోని హెచ్ఎల్ఆర్ ని పరిశీలించి, పరిసరాల అపరిశుభ్రంపై అసహనం వ్యక్తం చేసి, శుభ్రత పాటించాలన్నారు. మ్యాప్ ద్వారా హెచ్ఎల్ఆర్ పరిధిలో నీటి సరఫరాని తెలుసుకొని, క్లోరిన్ శ్యాంపిల్ పరిశీలించి, త్రాగునీటి సరఫరాలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, త్వరలో సమగ్రంగా సమీక్ష చేస్తామని తెలిపారు. పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, డ్రైన్లలో, ఖాళీ స్థలాల్లో చెత్త ఉండడం గమనించి, ఇన్స్పెక్టర్, కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసి, గ్యాంగ్ వర్క్ లు చేపట్టడం లేదని, ఇక నుండి రోజువారీ పర్యటనల్లో మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ కూడా పరిశీలిస్తామన్నారు. కార్మికులు నిర్దేశిత సమయం విధుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా నిర్లక్ష్యాన్ని గమనిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈ వేణు గోపాల్, డిఈఈలు రమేష్ బాబు, సతీష్ కుమార్, ఏసిపి రెహ్మాన్, ఎస్ఎస్ ఐజాక్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జీఎంసీలో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

మొదటి పేజీ తరువాయి

కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగిందన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజు మరెన్నో చేసుకుంటూ ప్రజా సేవలో నిలవాలన్నారు. అధికారంలో లేని సమయంలో రాష్ట్రంలో ఆయన చేసిన యువగళం కారణంగానే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. యువగళం పాదయాత్రలో ఆయన చేసిన పలు వాగ్దానాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే ఎన్నో నేరవేర్చారన్నారు. ఐ.టి శాఖా మంత్రిగా ఉంటూ రాష్ట్రానికీ ఎన్నో పెట్టుపడులు వచ్చేలా కృషిచేస్తున్నారని, ముఖ్యంగా విద్యాశాఖామంత్రిగా విద్యాశాఖలో సమూలమార్పులు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలపై పాజిటివ్ పర్సెప్షన్ మరింతగా మెరుగుపరచాలి

మొదటి పేజీ తరువాయి

రవాణా శాఖ, రవాణా శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, అగ్నిమాపక శాఖలలో వివిధ అంశాలపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజలు అందించిన ఫీడ్ బ్యాక్ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్ స్టేషన్లలో తాగునీరు, పరిశుభ్రత, సీటింగ్ ,మరుగుదొడ్ల నిర్వహణ తదితర మౌలిక సౌకర్యాలు సక్రమగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్టాండ్ లలో ప్రయాణికులకు ఆర్ ఓ వాటర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. దుకాణాల్లో ఎమ్మార్పీకే విక్రయాలు జరిగేలా తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రయాణికులతో డ్రైవర్లు, కండక్టర్లు బిహేవియర్ మర్యాదగా ఉండేలా, భద్రత చర్యలపై నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారులు లైసెన్సులు జారీ, వాహనాలు రిజిస్ట్రేషన్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇబ్బంది లేకుండా నిర్వహించాలన్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు భద్రతా నిబంధనలు పాటించేలా నిరంతరం తనిఖీ నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీలో కచ్చితంగా నిబంధన పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో డిజిటల్ సర్వీసులపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారులకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ సేవలపై తెలియజేయడంతో పాటు, అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ వాటి వివరాలు తెలియజేస్తూ ప్రచార పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ సేవలు పారదర్శకంగా, సకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా అందించేలా ఉద్యోగులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అందించే ఫేక్ సర్టిఫికెట్ల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్నిమాపక శాఖకు సంబంధించిన ఎన్ఓసీల దరఖాస్తులు విత్ ఇన్ ఎస్ ఎల్ ఏ లో కచ్చితంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా ఉప రవాణా కమిషనర్ సీతారామిరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస రెడ్డి, ఆర్టీసీ ఆర్ ఎం డి సాంబ్రాజ్యం, ఆర్టీవో శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనపై తొలి తిరుగుబాటు పాదయాత్ర చేసిన సైనికుడు నారా లోకేష్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో 2019 నుండి 2024 వరకు జరిగిన గత వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనపై తొలి తిరుగుబాటు పాదయాత్ర చేసిన తెలుగు సైనికుడు నారా లోకేష్ అని పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ పేర్కొన్నారు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి నారా లోకేష్ పుట్టినరోజు కేక్ కట్ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వలివేటి మురళీకృష్ణ మాట్లాడుతూ నారా లోకేష్ గత వైసిపి నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచడానికి చేపట్టిన యువగళం పాదయాత్రలో నారా లోకేష్ నడవలేడు నడక మొదలు పెడితే నడవనీయమన్నారు ఆనాటి ప్రభుత్వ పెద్దలు సభలు పెడితే వేదికలు లేకుండా చేశారు రోడ్డుమీద మీటింగ్ పెడతామంటే అవకాశం లేకుండా చేశారు చిన్న స్టూలు ఎక్కి మాట్లాడితే స్టూలు లాగేశారు మైకులు లేకుండా చేశారు కానీ ఆ యువగళం స్వరం ఆగలేదు తరం మారింది స్వరం మారింది అనే నినాదంతో ఆ స్వరం ఈ రాష్ట్రాన్ని 3132 కిలోమీటర్లు పాదయాత్ర 226 రోజులపాటు 97 శాసనసభ నియోజకవర్గాలను పలకరిస్తూ 32 వేల గ్రామాల మధ్య నుండి సాగుతూ ఒక కోటి 50 లక్షల మంది ప్రజల గుండెల తలుపులు తడుతూ పేదలు బడుగులు బలహీనులను పలకరిస్తూ వారి కష్టాలను కన్నీళ్లను ఓదారుస్తూ నేనున్నానంటూ భరోసా కల్పించి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తానని ప్రజల్లో నమ్మకాన్ని కలిగించి తెలుగుదేశం పార్టీ విజయానికి మూలస్తంభంగా నాడు నారా లోకేష్ నిలిచారని అన్నారు నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మోషన్ అహ్మద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో నూతన రాష్ట్ర పునర్నిర్మాణాన్ని సాధించడంలో నారా లోకేష్ తన వంతు భాగస్వామ్యం కనబరుస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు నియోజకవర్గం కార్యదర్శి పడమట జగదీష్ కుమార్ మాట్లాడుతూ నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు నిరంతరం రాష్ట్ర ప్రగతి కోసం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న నారా లోకేష్ చిరకాలం వర్ధిల్లాలని కోరారు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలలో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తాళ్ల శ్రీనివాసరావు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు సుశీల్రావు గుంటూరు జిల్లా మిర్చి యార్డు మాజీ డైరెక్టర్ దర్శి వెంకటేశ్వరరావు పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బోయపాటి రామ్మోహన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోసూరి పూర్ణచంద్రరావు డాక్టర్ శివాజీ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాగోలు రాము పాతూరు ఎస్సీ నాయకులు లాజర్ పంచాయతీ వార్డు మెంబర్ ఆలపాటి ఉమామహేశ్వరరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోజెస్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## స్కిల్ డెవలప్మెంట్ సీఆర్డీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**తాడికొండ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని తుళ్లూరు సి ఆర్ డి ఏ ప్రధాన కార్యాలయం వద్ద స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధాని కేంద్రంగా వివిధ కంపెనీలు అమరావతిలో పెట్టటం శుభ పరిణామం అన్నారు. వీటిలో వివిధ కన్స్ట్రక్షన్ కంపెనీలు, మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ లలో డిగ్రీ,బీటెక్, ఐటిఐ, పాలిటెక్నిక్ వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులైన నిరుద్యోగులకు ఇది మంచి అవకాశం అని, సుమారుగా 550 ఉద్యోగాలు నియమించుకోవడానికి కంపెనీలు ముందుకు రావడం శుభ పరిణామం అని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్డిఏ అధికారులు స్కిల్ డెవలప్మెంట్ అధికారులు పలువురు నిరుద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు అంకిరెడ్డిపాలెం హైస్కూల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు చావలి సరోజిని మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన ప్రతిభకు తగిన విధంగా లక్ష్యాన్ని సాధించేందుకు చదువుల తల్లి ఆశీస్సులతో చిత్తశుద్ధితో కృషి చేయాలని పేర్కొన్నారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సరస్వతీ దేవి అమ్మవారికి పూజలు చేయడం విద్యార్థులకు శుభప్రదమని , అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విశ్రాంత వ్యాయామ అధ్యాపకుడు సంజీవరెడ్డి సూచించారు. కళాశాల ఇంచార్జి రామచంద్ర రావు ఆధ్వర్యంలో దాత ఈదా వెంకటేశ్వర రెడ్డి సరస్వతీ దేవి కి విశేష పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కమిటీ సభ్యులు గంగాధర రెడ్డి, పుల్లారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## వెస్ట్ తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది ప్రతిజ్ఞ

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని గుంటూరు వెస్ట్ తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. సిబ్బంది చేత తాసిల్దార్ వెంకటేశ్వరరావు ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో... ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఆర్.ఐ మాణిక్యరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలిలోని సహాయ మలేరియా అధికారి కార్యాలయాన్ని, ఫైలేరియా విభాగాన్ని శుక్రవారం రాష్ట్ర ఎంటమాలజికల్ కన్సల్టెంట్ పోలు కొండారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డు లను, స్టాక్ రిజిస్టర్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. దోమల నివారణ కు ఉపయోగించే పవర్ స్ప్రేయర్, ఫాగింగ్ మిషన్ ,హ్యాండ్ స్ప్రేయర్ వంటి పరికరాల పనితీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. దోమ లార్వాలను నివారించుటకు వినియోగించే వివిధ రకాల మందుల నాణ్యతను పరిశీలించారు. దోమలు నివారణలో వినియోగించే మందు మోతాదు వివరాలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. దోమల ద్వారా వ్యాపించే జ్వరాలు అదుపులో చేసేందుకు అనుసరించవలసిన మార్గాలను తెలియచేశారు. కొండారెడ్డి మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని కోరారు. కీటక జనిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు కేసు వివరాలు తెలిసిన వెంటనే ఆ ప్రాంతాల సంబంధించి సర్వే నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు మాట్లాడుతూ దోమల నివారణకు వాడే మందులను తగిన మోతాదులో వినియోగించాలని ఆయన కోరారు. మురుగునీటి కాలువ లలో నీటిపారుదల సక్రమంగా జరిగే విధంగా మున్సిపల్ అధికారుల సహకారంతో ముందుకు వెళ్లాలని తద్వారా లార్వా పుట్టకుండా చూడవచ్చునీ అన్నారు. సర్వే నిర్వహించేటప్పుడు లార్వా ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లయితే వెంటనే స్ప్రేయింగ్ చేయించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి , పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, యుయల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అంది బాలచంద్రమౌళి, ఫైలేరియా ఎస్ హెచ్ ఐ జి.రవికుమార్ సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు తిరువీధుల శివరామ ప్రసాద్, షేక్ బాషీద్ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్, మైలా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారానికి గురైన బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం

**- బాధిత కుటుంబానికి మూడు లక్షల చెక్కును అందిస్తున్న ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్**



**పొన్నూరు, మేజర్ న్యూస్:** పొన్నూరు పట్టణంలోని 19వ వార్డులో ఇటీవల చోటుచేసుకున్న అత్యాచార ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ శుక్రవారం బాధితురాలి కుటుంబాన్ని ప్రత్యక్షంగా పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి పరిస్థితిని తెలుసుకుని, మానసిక ధైర్యం చెప్పి ప్రభుత్వం తాను ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ ఘటన అత్యంత బాధాకరమైనదని, సమాజాన్ని కలచివేసే ఇలాంటి అమానుష ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు. బాధితురాలికి పూర్తి న్యాయం జరిగేలా, దోషిని కఠిన శిక్షలు పడేలా ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు చేపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ద్వారా రూ.3,00,000/- (మూడు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయంను చెక్కును ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అందజేశారు. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంతైనా భరోసానిచ్చేదిగా ఉంటుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ, పొన్నూరు నియోజకవర్గ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, అలాంటి వారిపై ప్రభుత్వం వెనకడుగు వేయకుండా కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు చేసినా, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించేందుకు కుట్రలు పన్నినా, అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. పొన్నూరు పట్టణంలో శాంతి భద్రతలను మరింత పటిష్టం చేసే దిశగా ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని, రాత్రి గస్తీ, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేసి, ప్రజలు నిర్భయంగా జీవించేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తెలియజేశారు . శాంతియుత, సురక్షిత పొన్నూరు నిర్మాణమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నడిగట్ల నారాయణ రావు, హరీష్, అరె వెంకట రమణ, హేమ సుందర్ రావు, గోలి శ్రీనివాసరావు, బాలారెడ్డి, జాలాది కోటేశ్వరరావు, వెంకట నాగేశ్వరావు, గోపి, కృష్ణారావు, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# 25న జాతీయ ఓటర్ల దినోత్సవం



## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఈ నెల 25వ తేదీన ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఎన్నికల నమోదు అధికారులు, జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కలుగ జేయుటకు విభిన్న కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. యువతను ఇందులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్ర తెలియజేయాలని చెప్పారు. కొత్తగా నమోదైన ఓటర్లకు వాటర్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఓటరుగా నమోదు కాకుండా మిగిలి ఉన్న యువతను ఓటర్లుగా నమోదు చేసుకునే విధంగా ప్రేరణ కల్పించాలని చెప్పారు. ఓటు ఒక వజ్రాయుధమని దాని విలువ ఎంతో గొప్పదని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటరు దినోత్సవంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరంలో అమరత్వం సాధించిన మహానాయకుడు అని, ఆయన ధైర్యం, త్యాగం, దేశభక్తి యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తి ఇస్తాయని జిల్లా కలెక్టర్ కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా ఉప రవాణా కమిషనర్ సీతారామిరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస రెడ్డి, ఆర్టీసీ ఆర్ ఎం డి సాంబ్రాజ్యం, ఆర్టీవో శ్రీహరి , కలెక్టరేట్ కార్యాలయం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉచిత కంటి పరీక్ష శిబిరం



**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధ వహించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఎన్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోన విజయ్ ప్రకాష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్ కంటి వైద్యశాల సౌజన్యంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్ విజయ్ ప్రకాష్, వివిస్సార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షీలా ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ కళాశాల వ్యవస్థాపకులు నన్నపనేని వెంకటరావు 46వ వర్దంతి సందర్భంగా విద్యార్థులుకు ముందుగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మొబైల్, కంప్యూటర్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకూ తగ్గించి పౌష్టికాహారంతో యాభై శాతం దృష్టిలోపాలను నివారించవచ్చని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కంటి పరీక్షలతో పాటు డాక్టర్ మోహన్ డియాబెటీస్ కేంద్రం ద్వారా ఉచితంగా మదేమేహం పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 500 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించమన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షీలా మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వివిఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల వ్యవస్థాపకులు నన్నపనేని వెంకట్రావు వర్దంతి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఉచిత వైద్య శిబిరాలతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యశాల ఆప్తమాలిక్ అసిస్టెంట్ రోహిణి, మేనేజర్ రాంబాబు, సాంకేతిక సిబ్బంది ఎ మునీశ్వర్, కళాశాల అధ్యాపక బృందం, కళాశాల ఎట సయ్యద్ జాహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై నోడల్ అధికారులు దృష్టి సారించాలి

**– నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. శుక్రవారం అమరావతి రోడ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో లైట్లు, ఫ్యాన్ లు, త్రాగునీరు, పారిశుధ్యంపై నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ తెచ్చుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదనే ఫిర్యాదు రాకుడదన్నారు. క్యాంటీన్ లో ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ని అందరికీ కనిపించేలా ఉంచాలన్నారు.

# ఆడపిల్లల చదువుకోసం తల్లిదండ్రులు కృషి చేయాలి



**పొన్నూరు, మేజర్ న్యూస్:** పొన్నూరు మండలం మామిళ్ళ పల్లి గ్రామంలో గ్రామ ప్రజలు ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతీ దేవి కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి. మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, మహిళలను దేవతలుగా పూజించే గొప్ప సాంప్రదాయం మనదని, సంప్రదాయాలను గౌరవిస్తూనే మన ఇంళ్ల లోని మహిళల చదువుకు ప్రోత్సాహం ఇవ్వాల్సిన బాధ్యత మనపైన ఎంతగానో ఉన్నదన్నారు. ఆడపిల్లల చదువుకోసం తల్లి దండ్రులు కృషి చేయాలని, ఎన్ని కష్టాలు,అవాంతరాలు ఉన్నా ఆడపిల్లల చదువు కొనసాగేలా కృషి చేయాలని, భవిష్యత్తులో చదువుకున్న ఆడ పిల్లలదే నని తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల అధ్యక్షులు చింతలపూడి. మురళీకృష్ణ, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు పిచ్చి రెడ్డి, పెన్షనర్స్ నియోజక వర్గ అధ్యకులు అక్కిరెడ్డి, గ్రామ సర్పంచి బుడే, గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్ల పూడి శ్యామ్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫారిన్ సర్వీసులకు దరఖాస్తులు ఆహ్వానం

**గుంటూరు కల్చరల్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నందు ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఆల్టర్నేటివ్ స్కూలింగ్ కోఆర్డినేటర్ పోస్టునకు ఫారిన్ సర్వీసు నిబంధనల ప్రకారం డిప్యూషన్ పై పనిచేయుటకు 55 సంవత్సరాల లోపు వయసు కలిగిన ప్రభుత్వ, జిల్లా పరిషత్ , మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లు ఐదు సంవత్సరాల సర్వీసు, సెకండరీ గ్రేడ్ టీచర్లు 8 సంవత్సరాల సర్వీసు కలిగి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవలసిందిగా గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం భాష తెలియజేశారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల 31 సాయంత్రం 5 గంటలకు లోపు గుంటూరు సమగ్ర శిక్ష అభియాన్ కార్యాలయం నందు అందజేయవలసిందిగా కోరారు. మరిన్ని వివరాల కొరకు samagrashikshaguntur.blogspot.com వెబ్సైటు లేదా సమగ్ర శిక్ష కార్యాలయం గుంటూరు నందు సంప్రదించగలరు.

# విప్పర్ల గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం



**గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్:** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో వాటిపై చాలా కీలక భూమిక పోషించిందని, పాడి పరిశ్రమ అభివృద్ధి చేసుకుంటూ సొంతంగానే చిన్న పరిశ్రమలను పెట్టుకోవచ్చని మాజీ సర్పంచ్ కొండవీటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చేతనేస్తూ రుణాలు కూడా మంజూరు చేస్తూ సబ్సిడీలను అందజేస్తుందని వివరించారు. పశు వైద్యాధికారుల సహకారంతో గ్రామంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు పాడి పరిశ్రమ ద్వారా నష్టాలు కష్టాల నుండి నిరుద్యోగ సమస్యలు కూడా పారాత్రులే ఉన్నత స్థితికి చేరవచ్చు అని ఆయన సూచించారు. క్రోసూరు మండలంలో విప్పర్ల, గరికపాడు గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగినది . విప్పర్ల గ్రామంలో పశు ఆరోగ్య శిబిరమును గ్రామ మాజీ సర్పంచ్ కొండవీటి శ్రీనివాసరావు ప్రారంభించారు. స్థానిక నాయకులు కొండవీటి వెంకటకృష్ణ, నర్ర గోవింద్, పశువైద్య సిబ్బందితో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ శిబిరం ద్వారా 38 రైతులకి చెందిన 82 పశువులకు పశు వైద్యము చేసి 33 దూడలకు నులి పురుగు మందులు, 1600 జీవాలకు నట్టల నివారణ మందులు అందించెను . ఈ శిబిరంలో పశు వైద్యాధికారి డాక్టర్ షేక్ బషీర్, పశు వైద్య సిబ్బంది అంకాలమని, ఆంజనేయులు నాయక్, షేక్ పర్వీన్, ఇంద్రాణి, కీర్తి, చట్ట గోపి, ల్యాబ్ టెక్నీషియన్ నందివర్ధన్ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**తాడికొండ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నియోజకవర్గంలోని తుళ్ళూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొని ముందుగా భారీ కేకును కట్ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి నందు రోగులకు పండ్లు ఫలహారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అత్యున్నత ఫలితాలను సాధిస్తున్నదని, ఐటీ శాఖ విశాఖపట్నం నందు గూగుల్ తో సహా పలు రకాల ఐటీ కంపెనీలు ఏర్పాటుకు ముందుకు వచ్చాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా ఫిరంగిపురం, మేడికొండూరు, తాడికొండ మండలాల్లో కూడా ఆయా గ్రామ నాయకుల ఆధ్వర్యంలో కేకును కట్ చేసుకుని పేదలకు పండ్లు అందజేశారు.

## పొన్నూరు చెస్ అకాడమీ, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 25 న చెస్ పోటీలు

**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు చెస్ అకాడమీ, లయన్స్ క్లబ్ ఆఫ్



పొన్నూరు నిడుబ్రోలు సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా స్కూల్ లెవెల్ అన్ రేటెడ్ చెస్ టోర్నమెంట్ ఈ నెల 25 ఉదయం 9:30 గంటలకు పొన్నూరు లయన్స్ క్లబ్ లో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం స్థానిక లయన్స్ క్లబ్ లో టోర్నమెంట్ సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనదలచిన వారు వారి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పదో తరగతి లోపు చెస్ అన్ రేటెడ్ బాల ,బాలికలు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొననున్నారు. పోటీల్లో పాల్గొనే వారు చెస్ బోర్డు ఇతర సామాగ్రి వారే తెచ్చుకోవాలని తెలిపారు. పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు, మెమెంటోలు మెడల్స్ అందచేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్.రఘునాథ్, టోర్నమెంట్ చీఫ్ అడ్వైజర్ ఆకుల సాంబశివరావు, లయన్స్ క్లబ్ కోశాధికారి పీ. త్రినాథ్ గుప్తా,చెస్ అకాడమీ పొన్నూరు అధ్యక్షులు జి.మురళీ కృష్ణ, చెస్ అకాడమీ సెక్రటరీ షేక్.బాజీ భాష పాల్గొన్నారు.

## రాజధాని రైతులకు అండగా ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ

### 208వ రోజు చేరిన రిలే నిరసన దీక్ష



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** పార్టీ ఆవిర్భావ దినోత్సవశీ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర పార్టీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటిలాగే సెకండ్ పూలింగ్ పేరట మోసపూరిత మాటలతో కూటమి ప్రభుత్వం రాజధాని రైతులను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. రాజధాని రైతుల కోసం 208 రోజులుగా పాటు పడుతున్న పార్టీ ఏఆర్ఎస్ పార్టీ అన్నారు. ఏఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అలాగే పాత్రికేయులకు ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. అదే విధంగా రాష్ట్ర రాజధానిలో 1000 గజాల ప్లాటు తొలి సంతకం చేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు దారునికి సొంత భూమి రైతుని చేస్తామని, ఆ భూమిలో శ్రీ గంధం ఎర్ర చందనం నాటించి 10 సంవత్సరాలలో 10 కోట్ల ఆస్తి పరులు అవుతారన్నారు. వృద్ధాప్య పింఛన్ ఇంటి వద్దకే వృద్ధులకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల కు ఇస్తామన్నారు. అర్హులైన యువతకు ఐదు సంవత్సరాలలో కోటి ఉద్యోగాలు, ఉచితశీగా మద్యం, ఇసుక, ప్రజా క్యాంటీన్లో రూపాయికే భోజనం వాలంటరీ వ్యవస్థను పర్మినెంట్ చేస్తామని తెలిపారు. మా ప్రధాన డిమాండ్లు రాజధాని రైతులకు ఎకరానికి కోటి రూపాయలు, 1250 గజాల ఇంటి స్థలం, ప్రతి నెల రైతు కూలీలకు రూ. 10,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు నెరవేరేంతవరకు రిలే నిరసన దీక్ష పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# అంతరిక్షమే 'నాలుగో యుద్ధ క్షేత్రం'

- డీఆర్‌డీవో మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ జీ. సతీష్ రెడ్డి
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రెండో రోజు ఘనంగా కొనసాగిన ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్ 2026



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** 'అంతరిక్షం కేవలం పరిశోధనలకే పరిమితం కాదు, అది నేడు దేశ రక్షణలో అంతర్భాగమైంది. భూమి (ఆర్మీ), ఆకాశం (ఎయిర్ ఫోర్స్), నీరు (నావీ) తర్వాత అంతరిక్షమే నాలుగో యుద్ధ క్షేత్రం' అని డీఆర్‌డీవో మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ జి. సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతరిక్ష సాంకేతిక రంగంలో గ్లోబల్ హబ్‌గా ఎదగడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ,హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమ్మిట్2026" రెండో రోజు శుక్రవారం ఘనంగా కొనసాగింది. ఈ ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్‌ను 'లెవరేజింగ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్ 2047' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతరిక్ష సాంకేతిక రంగంలో పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమఅకాడెమీ కలయికలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దేశంలోని పలు ప్రతిష్టాత్మక కంపెనీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్నారు.



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్‌డీవో మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక సలహాదారు డాక్టర్ జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ 'స్పేస్ అనేది మన జీవితంలో ఒక భాగం అవుతుందని సారభాయ్ దశాబ్దాల క్రితమే చెప్పారని, నేడు అది అక్షరాలా నిజమైందన్నారు.

### విద్యార్థులే భారత అంతరిక్ష రంగ వారధులు

**- డాక్టర్ పావులూరి సుబ్బారావు**

'భారతదేశం అంతరిక్ష రంగంలో ప్రపంచానికే దిక్సూచిగా మారుతోంది. ఈ ప్రయాణంలో విద్యార్థులు కేవలం ప్రేక్షకులుగా కాకుండా, భాగస్వాములుగా మారాలి' అని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఛాన్సలర్, అనంత్ టెక్నాలజీస్ సీఎండీ డాక్టర్ పావులూరి సుబ్బారావు పిలుపునిచ్చారు.

### అపజయాలే విజయానికి తొలిమెట్లు

**- ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు**

'అంతరిక్ష పరిశోధనల్లో అపజయాలను చూసి కుంగిపోకూడదని, వైఫల్యాలను ఎదుర్కోవడం నేర్చుకున్నప్పుడే గొప్ప విజయాలు లభిస్తాయని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన మాటలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి' అని ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు అన్నారు. రెండో రోజు కార్యక్రమంలో విజేతలకు 1,11,000 రూపాయల నగదు బహుమతులను అందించారు.

### ప్రతిష్టాత్మక కంపెనీలతో పలు అవగాహన ఒప్పందాలు కుదిరాయి

కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సీఎండీ, విజ్ఞాన్స్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, ఏపీ స్పేస్‌టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. శేషగిరిరావు, ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిబార్ డెంటల్ కాలేజీ లో అధునాతన డిజిటల్ డెంటిస్ట్రీ ల్యాబ్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** తక్కెళ్లపాడు లోని సిబార్ దంత వైద్య కళాశాల లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన డిజిటల్ డెంటిస్ట్రీ ల్యాబ్ ను డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి చంద్ర శేఖర్ ప్రారంభించారు. అనంతరం ప్రసంగిస్తూ దంత వైద్యం లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ।ల్యాబ్ ను ఏర్పాటు చేసినందుకు సిబార్ యాజమాన్యం ను అభినందించారు. పరిశోధన రంగం లో సిబార్ పురోగతిని కొనియాడారు. పరిశోధన రంగం లో ప్రగతిని సాధించుటకై డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం అంతర్జాతీయ ఖ్యాతి సంస్థలు, విద్యాలయాల తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకొంటున్నట్లు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరిశోధనలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని తెలిపారు. అనంతరం కళాశాల డీన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ ప్రసంగిస్తూ డిజిటల్ డెంటిస్ట్రీ అనేది అధునాతన సాంకేతికతను ఉపయోగించి కంప్యూటర్ ఆధారిత డిజైన్ సహాయం తో కృత్రిమ దంతాలను అమర్చడం, స్మైల్ డిజైనింగ్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కృష్ణ మోహన్, ప్రిన్సిపాల్ డాక్టర్ రమణా రెడ్డి, భారత దంత వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ రేవతి, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు మేడికొండూరు విద్యార్థిని అనూష



**మేడికొండూరు మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి హాకీ పోటీలకు గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చిరతనగండ్ల అనూష ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. జయప్రద తెలిపారు ఈనెల 22 నుండి 24 వరకు చిత్తూరు జిల్లా చంద్రగిరిలో జరిగిన స్కూల్ గేమ్స్ లో అండర్ 14 రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరఫున హాకీ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో జరిగే జాతీయ స్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు టి వాణి సునీల. కే బాలకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థిని సిహెచ్ అనూషను గ్రామ సర్పంచ్ పూల నాగమణి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ షేక్ ఆదాం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**మేడికొండూరు మేజర్ న్యూస్ :** మేడికొండూరు మండల పరిధిలోని విసదల అడ్డరోడ్డులో గల ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హాజరై నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి సంజయ్ మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన పాత్ర అనన్యసాధారణమని, యువతకు ఆయన జీవితం ఒక స్ఫూర్తిదాయక మార్గదర్శకమని తెలిపారు. "మీకు మీరు నమ్మకం పెట్టుకోండి, దేశసేవే లక్ష్యంగా ముందుకు సాగండి" అనే నేతాజీ మాటలు నేటి యువతకు ఎంతో ప్రాసంగికమని పేర్కొన్నారు. అలాగే కళాశాల ఎకడమిక్ డైరెక్టర్ కోట శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు నేతాజీ జీవిత చరిత్ర, ఆయన దేశభక్తి, త్యాగాలను వివరిస్తూ నేతాజీ భారత జాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పాల్గొని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉధృతం చేశారు. మహాత్మా గాంధీతో భావజాల భేదాలు ఉన్నప్పటికీ, దేశ స్వాతంత్ర్యం కోసం మరింత కఠినమైన మార్గాలు అవసరమని ఆయన నమ్మారు. అందుకే ఆయన "ఆజాద్ హింద్ ఫౌజ్" (ఇండియన్ నేషనల్ ఆర్మీ INA) ను ఏర్పాటు చేసి, "మీరు నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అనే నినాదంతో కోట్లాది భారతీయులను ఉద్యమంలోకి ఎంతో కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశభక్తి గీతాలు, నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో బి సీతారామయ్య, అధ్యాపకులు, విభాగాధిపతులు, పరిపాలనా సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని నేతాజీ ఆశయాలను అనుసరించాలని సంకల్పించారు. ఈ కార్యక్రమం పట్ల కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్ బాబు గారు హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కల్గి ఉండాలి
### నగర కమిషనర్ కె.మయూర్ అశోక్




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కల్గి ఉండాలని, బిఎల్ఓలు ఎప్పటికప్పుడు ఓటు నమోదుపై అవగాహన కల్గించాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ), నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో పశ్చిమ నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి చల్లా ఓబులేసుతో కలిసి నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందితో ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటు ఎంతో ప్రాధాన్యత కల్గి ఉన్నదని, భారత రాజ్యాంగం అందించిన విధంగా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్గి ఉండేలా బిఎల్ఓలు అవగాహన కల్గించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓలు రాంబాబు, బి.శ్రీనివాసరావు, మేనేజర్ బాలాజీ బాష, విభాగ సూపరిండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నగరంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



**గుంటూరు కలెక్టర్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర" థీమ్ తో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఎదురు, జిఎంసి ఎదురు, పివికే నాయుడు మార్కెట్ లోని టాయ్ లెట్స్ లను శుభ్రపరిచే కార్యక్రమం జరుగుతుందని, అలాగే నగరంలోని వార్డ్ సచివాలయాల వారీగా కూడా జరిగే కార్యక్రమాల్లో నగర ప్రజలు విరివిగా పాల్గొనాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా వార్డ్ ల వారీగా ఉదయం 7:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్థానిక కార్పోరేటర్ల ఆధ్వర్యంలో వార్డ్ సచివాలయ కార్యదర్శులు నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ర్యాలీ, ప్రతిజ్ఞ, ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. వార్డ్ లోని విద్యాసంస్థల్లో విద్యార్థులకు చేతుల పరిశుభ్రత, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై అవగాహన కల్గించేలా నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి నిరంతర శ్రామికుడు మంత్రి లోకేష్

- విద్యావ్యవస్థలో సమూల మార్పులు
- కూటమి ప్రభుత్వానికి కోట్ల నిధులు సమీకరించిన మంత్రి లోకేష్
- మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలలో : కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కూటమి పాలనలో వేలకోట్ల రుపాయల పెట్టుబడులు తీసుకొచ్చి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న యువ నాయకుడు, ఐటి,విద్యాశాఖామాత్యులు నారా లోకేష్ అని శాసనసభ్యులు తన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణం రఘురామ్ నగర్ ప్రజా వేదిక నందు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన కేక్ ను ఆయన కట్ చేసి, నేతలకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు ఆశాకిరణం, ప్రజల కోసం రాష్ట్ర ప్రగతి కోసం అలుపెరగని శ్రామికుడు,. తండ్రి నారా చంద్రబాబు నాయుడు బాటలో నడుస్తూ, అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానంటూ నారా లోకేష్ తన జీవితాన్ని ప్రజాసేవకి అంకితం చేసిన యువతేజమన్నారు.విద్యా రంగంలో పెనుమార్పులు తెచ్చిన నాయకుడన్నారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు . అనంతరం పరివర్తన స్కూల్ నందు విద్యార్థులకు పుస్తకాలు దుప్పట్లుపంపిణి, పట్టణం నందు మాతృశ్రీ మొల్లమాంబ వృద్ధాశ్రమం నందు అన్నదానం దుప్పట్లువి పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన, వైద్య శిబిరాలను శాసనసభ్యులు కన్నా ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాలలో పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు మస్తాన్ వలి, అనుబంధ సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## అర్థం అర్హత ఉన్న వారందరూ ఓటు హక్కు పొందాలి



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఓటర్ల ప్రతిజ్ఞ ను జిల్లా పరిషత్ ఉద్యోగులచే చేయించారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ సామ్యూల్ పాల్, పరిపాలన అధికారులు నిర్మల భారతి, రత్నబాబు, సిసి చంద్రమోహన్, పూర్ణచంద్రారెడ్డి, శోభా రాణి, రామకోటయ్య, నాగరాజు, సి. హెచ్. శ్రీనివాస్, టి.శ్రీనివాస్, ప్రతాప్, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి మొదటి వారంలోగా అర్వోబీ, అర్యూబీలను పూర్తి చేయండి

– రైల్వే, రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని రైల్వే లెవెల్ క్రాసింగ్ ల వద్ద మంజూరైన ఆర్వోబీ, ఆర్యూబీలను రైల్వే, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. శుక్రవారం నరసరావుపేట లోని స్థానిక కలెక్టరేట్ ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆర్వోబీ, ఆర్యూబీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటి వారంలోగా ప్రతిపాదన దశలో ఉన్న 20 ఆర్వోబీ, ఆర్యూబీ లకు సంబంధించి సంయుక్త తనిఖీలను ఫిబ్రవరి మొదటి వారంలోగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే డీపీఆర్లు పూర్తయిన 11 ఆర్వోబీ, ఆర్యూబీ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, ఆర్డీవోలు మధులత, మురళీకృష్ణ, తహసీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు పూర్వ అభ్యసన శిక్షణ గుర్తింపు కార్యక్రమం
## జిల్లా శిక్షణ అధికారిని అరుణ



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం లోని సింగరాయపాలెం తండా గ్రామం లో బొడ్రాయి వద్ద నందు రైతులకు పూర్వ అభ్యాస శిక్షణ లో భాగం గా రైతులకు సమగ్ర పంటల యాజమాన్య పద్ధతుల పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి యం. అరుణ మాట్లాడుతూ కేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంపొందించుకోవాలంటే పచ్చి రొట్ట పైర్లు, పంట అవశేషాలను కాల్చి వెయ్యకుండా కుళ్ళ బెట్టుకోవాలని వరకు. అలాగే జీవన మందుల వాడకం వలన రసాయన మందుల వాడకం 20% తగ్గుతుందని చెలియచేశారు. మండల వ్యవసాయ అధికారి, మాచవరం కే రామమ్మ ఈ పంట నమోదు పై ఫార్మర్ పై ఏపీఎఫ్ ఆర్ సీషన్ పై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ కేంద్రం విస్తరణ అధికారి కరీమున్, గ్రామ ఉద్యాన సహాయకుడు , శ్రీను నాయక్ గ్రామ నాయకులు ,రైతులు చేస్తారు.

## రిపబ్లిక్ డే రోజు మాంసాహార విక్రయాలపై నిషేధం




**వినుకొండ మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గణతంత్ర దినోత్సము సంధర్భముగా 26.01.2026 న అనగా సోమవారము వినుకొండ పట్టణము నందు మాంసాహారము నిషేదించడమైనదని మరియు జంతువధశాల మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. కావున మాంసము వ్యాపారస్థులు,చికెన్ స్టాల్స్ వారు,చేపల వ్యాపారస్థులు తమ అంగళ్ళు మూసివేయాలని తెలిపారు. హోటల్స్, రెస్టారెంట్స్ వారు కూడా 26.01.2026 న మాంసాహారము విక్రయము నిలిపి వేయాలని తెలియజేశారు. ఇందుకు భిన్నముగా వ్యవహరించు వారి పై చట్టరిత్యా తగు చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూలలో యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని డోకిపర్రు సమీపంలో ఉన్న యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.కళాశాలలో కాన్సియంట్ గ్లోబల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కంపెనీ హెచ్ఆర్ అనూష ఆధ్వర్యంలో మూడు దశలలో ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ మర్రెడ్డి తెలిపారు . మొదటి దశలో రాత పరీక్ష, వాటిలో ఉత్తీర్ణులైన వారికి రెండో దశలో గ్రూప్ డిస్కషన్, వాటిలో ఉత్తీర్ణులైన వారికి మూడో దశలో టెక్నికల్ అండ్ హెచ్ఆర్ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఎంపికలలో ఇద్దరు విద్యార్థులు శోభిల వెంకట సాయి సుధా కిరణ్ మరియు షేక్ యాసిన్ ఆర్ఫత్ 8.5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించారన్నారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ ఫాతిమా మర్రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాలలో నిర్వహించిన టెక్నికల్ ట్రైనింగ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందన్నారు. ఎంపికైన ఇద్దరు విద్యార్థులను, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులను మరియు విభాగాధిపతులను అభినందించిన వారిలో ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మేడికొండూరు మేజర్ న్యూస్:** నేడు మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ నాగరాజ కుమార్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన వివరించారు. మండల పరిధిలోని సిరిపురం భీమినేని వారి పాలెం, జంగంగుం ట్లపాలెం, సరి పూడి, వెలవర్తిపాడు గ్రామాల్లో ఈ అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు.

## వైసీపీ కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** వైసీపీ కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మేడికొండూరు మండల వైసిపి పార్టీ వాకింగ్ ప్రెసిడెంట్ షేక్ బాజీ అన్నారు. మేడికొండూరు మండల పరిధిలోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడికొండ ఎమ్మెల్యే చేసిన వాఖ్యా లపై ఆయన దుయ్యబట్టారు. గత ఎన్నికలలో వైసిపి కార్యకర్తలే తాడికొండ నియోజకవర్గం నుంచి మిమ్మల్ని నాలుగువేల మెజార్టీతో గెలిపించారని, డబ్బు కోసం గెలిపించిన పార్టీని వెన్నుపోటు పొడిచిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. తాడికొండ నియోజకవర్గంలో మీరు ప్రతి పదవికి, ట్రాన్స్ఫర్ కి డబ్బులు వసూలు చేయడంతోనే మిమ్మల్ని పార్టీ నుండి దూరం పెట్టారన్నారు. ఇంతటి విష సంస్కృతి ఉన్న మీకు వైసీపీ కార్యకర్తలను అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రంలో ఎక్కడ తిరిగే పరిస్థితి లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## నేడు ముస్లిం సోదరుల ఆత్మీయ సమ్మేళనం

**మేడికొండూరు,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పేరిచర్ల జంక్షన్ లోని రవీంద్ర హోటల్ గ్రౌండ్లో శనివారం ముస్లిం సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అభిబుల్లా శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు,ఫిరంగిపురం మండలాల ముస్లిం సోదరులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## గురజాలలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**గురజాల మేజర్ న్యూస్:**గురజాల పట్టణంలో తెలుగు దేశం పార్టీ మండల కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు మనవడు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తనయులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ గళం పాదయాత్ర రథసారథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు 43వ జన్మదిన సందర్భంగా గురజాల గౌరవ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కేక్ కటింగ్ కార్యక్రమం తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26 న రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఐ వి ఎఫ్ పెరిటిలిటీ శిబిరం



**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం, నోవా ఐ వి ఎఫ్ ఫెరిటిలిటి వారి సంయుక్తంగా ఉచిత సంతాన ఉత్పత్తి శిబిరం సోమవారం నిర్వహించనున్నారు. స్థానిక బస్టాండింగ్ అవుట్ గేటు ఎదురుగా గల ఈ కన్వెన్షన్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైన వారు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొవాలని క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, హాస్పిటల్ సేల్స్ మేనేజర్ కొంగర శివకృష్ణ, ఎగ్జిక్యూటివ్ కానాల నరేష్, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, క్లబ్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి సరోజ్ బాబు ప్రసాద్ తదితరులు తెలిపారు.

## శక్తి విద్యార్థుల్లో, మార్పు విద్యలో ఏస్ ఏఫ్ ఐ తో ముందుకు"
## టీ.జే.పీ.ఎస్ కాలేజ్ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం టీజెపిఎస్ కాలేజీలో కమిటీ వేయడం జరిగింది ఇందులో భాగంగాఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ యశ్వంత్ మాట్లాడుతూ టీజెపిఎస్ కాలేజీ అధ్యక్ష కార్యదర్శులు గోపి, గోవింద్ గా కమిటీ సభ్యులు రాకేష్, నవీన్, ప్రేమ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కాలేజీలో క్యాంటీన్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి అధిక రేట్లు వసూళ్లు చేస్తున్నారు దానిమీద ఎస్ఎఫ్ఐ స్పందించి తక్షణమే పనిచేయాలని అదేవిధంగా మోటార్ సైకిల్, సైకిల్ స్టాండ్ లో అధికంగా రుసుము వసూలు చేస్తున్నారు దీనిమీద ఎస్ఎఫ్ఐ పని చేయాలని విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు మనం స్పందించి దానిమీద పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### హిందూ సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
## – ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** హిందూ సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్క రూ బాధ్యతగా కృషి చేయాలని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చా రు. ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ త్రికో టేశ్వర స్వామి సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠంలో వేద విద్యను పూర్తిచేసుకున్న విద్యార్థులకు యోగ్యతా పత్రాలు అందజేసే ప్రధాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేద విద్య భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాణాధారమని పేర్కొన్నారు. యువత వేద విద్యను అభ్యసించడం ద్వారా నైతిక విలువలు పెంపొందుతాయని, సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. వేద పండితుల సేవలను ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేద విద్యార్థులు వేద మంత్రోచ్ఛారణతో సభను మంత్రముగ్ధులను చేశారు. అనంతరం విద్యార్థు లకు యోగ్యతా పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు వంగల కృష్ణమూర్తి అవదాని, పుల్లేటికుర్తి గణపతి శర్మ, సూర్య రాజేశ్వర ఘనాపాటి,కే వి ఎస్ కృష్ణ ప్రసాద్, సాగి ఆంజనేయ శాస్త్రి టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు, వేద పండితులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్ లో ముగిసిన అంతర్ కళాశాలల సాఫ్ట్‌బాల్ పోటీలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** జట్టు ఐక్యత, పట్టుదల విజయానికి ప్రధాన మార్గమని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు.స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల సాఫ్ట్‌బాల్ (మెన్) టోర్నమెంట్ పోటీలు శుక్రవారం నాడు ఘనంగా ముగిసాయి. ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లతో సాగిన ఈ టోర్నమెంట్‌లో సి.ఆర్ డిగ్రీ కాలేజీ (చిలకలూరిపేట) జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి, విన్నర్ ట్రోఫీ ని కైవసం చేసుకుంది. కె.హెచ్ అండ్ ఎల్.ఎస్ స్కాలర్స్ డిగ్రీ కాలేజీ (పిడుగురాళ్ల) జట్టు రెండవ స్థానం లో నిలిచి, రన్నరప్ ట్రోఫీని అందుకోగా, తృతీయ స్థానంలో ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల, నాల్గొవ స్థానంలో వాగ్దేవి డిగ్రీ కాలేజీ (నరసరావుపేట) జట్లు నిలిచి ట్రోఫీలను అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులతో ఏ యెన్ యూ సాఫ్ట్ బాల్ (మెన్) జట్టును సెలెక్షన్ కమిటీ సభ్యులు ఎంపిక చేశారు. తమ కళాశాల వేదికగా జరుగుతున్న ఈ టోర్నమెంట్ ద్వారా యువ క్రీడాకారులకు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొనే గొప్ప అవకాశం లభించాలని ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ఆశాభావం వ్యక్తం చేస్తూ , అందుకు క్రీడాకారులు నిరంతరం శ్రమించి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ డా.పి.గౌరీ శంకర్, డా.ఎమ్. శివరామకృష్ణ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ టోర్నమెంట్ ఆబ్జర్వర్ డా. సూర్యనారాయణ, ఏ యెన్ యూ సెలెక్షన్ కమిటీ మెంబర్స్ డా. ప్రీతం ప్రకాష్, డా.ఎమ్.బుచ్చిబాబు, మరియు డా.పాతూరి శ్రీనివాస్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధి లోని వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక కుటుంబం – ఒక వ్యాపారవేత్త తయారు చేద్దాం

### – నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి
### బ్యాంకర్ల సమీక్షలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**గుంటూరు , కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడానికి ఒక కుటుంబం – ఒక వ్యాపారవేత్త కు నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ( డీఐఈపీసీ) సమావేశం జరిగింది. సమావేశం అజెండా అంశాలపై జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో ఒక కుటుంబం – ఒక వ్యాపారవేత్త కార్యక్రమంలో బ్యాంకర్లు మంజూరు చేసిన రుణాలు మార్చి 8 నాటికి నూరుశాతం గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సింగల్ విండో ద్వారా అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ విత్ ఇన్ ఎస్ ఎల్ ఏ లోనే అనుమతులు మంజూరు చేసేలా పరిశ్రమల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు శిక్షణ ఇవ్వటానికి, పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కల్పించానికి ప్రత్యేకంగా ఒన్ స్టాప్ సెంటర్ ను ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ఎఎంపి శిక్షణ కార్యక్రమాలు డీఆర్డీఎ, మెప్మా, మండల స్థాయి అధికారులు, పరిశ్రమల అసోసియేషన్ లను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం సక్రమంగా నిర్వహించేలా జిల్లా పరిశ్రమ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పరిధిలో ఎస్ ఐ పీ బి, క్యాబినెట్ లో అనుమతులు ఇచ్చిన పరిశ్రమలు, రాష్ట్ర ప్రభుత్వం తో ఎంఓయు చేసుకున్న పరిశ్రమలు ఏర్పాటు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షించాలన్నారు. స్మార్ట్ మీటర్లు పై వ్యాపార వేత్తలకు అవగాహన కల్పించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమల రాయితీలకు సంబంధించి 18 క్లైయిమ్స్ కు రూ.1,63,91,972/-మంజూరు చేస్తూ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆమోదించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ జయలక్ష్మి, , ఏపిపిసీబి ఈఈ ఎండి నజీనా బేగం, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎంఎల్ఎన్ రావు, డిపిఓ సాయికుమార్, జిల్లా ఉపాధి అధికారి దుర్గా బాయి, లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్ రెడ్డి, డీఆర్డీఎ పిడీ విజయలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డిడి చెన్నయ్య, డిసిఎల్ఏ. గాయత్రి దేవి , జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డిడి వందనం, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సంజీవరావు,జిల్లా టూరిజం శాఖ అధికారి రమ్య, సీపీడిసీఎల్ గుంటూరు సర్కిల్ ఈఈ నాగేశ్వరరావు,కేవిఐబి ఏడి ఎ ఆనంద్ కుమార్, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు, సిక్కి ఆర్ఎం పరిమళ, డీఐసీసీఐ జిల్లా కో ఆర్డినేటర్ కె పావని తదితరులు పాల్గొన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి , గుంటూరు వారిచే జారీ.

## పెండింగ్లో ఉన్న రూ.7200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో 7,200 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్స్ సౌకర్యాలు మెరుగు పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దళిత బహుజన ఫ్రంట్ సమాలోచన సమావేశం డిమాండ్ చేసింది. విజయవాడ బాలోత్సవ భవన్ లో దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ కుమార్ అధ్యక్షతన శుక్రవారం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్, స్కాలర్షిప్లపై స్థాయి సమాలోచన సమావేశం జరిగింది. ఏపీ బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్, మాజీ ఎమ్మెల్సీ కె యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ రూ.7200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అద్దె భవనాల్లో ఉన్న 600 హాస్టళ్లకు పక్కా బిల్డింగులతో సకల సౌకర్యాలతో హాస్టల్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్య వైద్యం వసతి మంచినీరు సక్రమంగా లేక 17 మంది విద్యార్థులు చనిపోతే ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం, రిపబ్లిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటీ దేవి ప్రసాద్, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్షణరెడ్డి మాట్లాడుతూ కనీస అవసరాలైన రక్షిత మంచి నీరు, మరుగు దొడ్లు, పౌష్టికాహారం అందించ లేని ప్రభుతాలు స్వర్ణాంధ్ర, వికసిత భారత్ అంటూ ప్రచారాలు చేసుకోవటం ఆత్మ వంచన అని అన్నారు. కార్యక్రమంలో ఆమాద్మీ పార్టీ కోఆర్డినేటర్ నేతి మహేష్, ఆర్ పి ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి పిట్టా వరప్రసాద్, ఎస్ ఏఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న, పిడిఎస్ య రాజేశ్, వైస్సార్సీపీ విద్యార్థి నేత రవి చంద్ర, డి బి ఏఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యారావు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి, ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుస్సా రత్న ప్రసాద్, బహుజన సేన సాయి చందు, బడ్జెట్ వాచ్ నేత హేమలత, వికలాంగుల సంస్థ జాతీయ నేత బందేల కిరణ్ రాజ్, డి బీఎఫ్ నేతలు కోసనశీ రామ్, సునీల్, చంద్ర నాయక్, రమాదేవి, పల్లె జ్యోతి చింత వెంకటేశ్వర్లు, రెల్లి సంఘం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు కీలకం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

### – ప్రతి కుటుంబం నుండి ఒక మహిళా ను పారిశ్రామికవేత్త గా తయారు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మహిళల ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. ప్రధానమంత్రి స్వానిధి వీధి విక్రయదారులకు క్రెడిట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట పట్టణంలోని టౌన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ రోడ్ల వెంబడి చిరు వ్యాపారం చేసుకునే మహిళలకు ఈ పథకం ద్వారా ఆర్థిక భద్రత, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతా యని అన్నారు. పల్నాడు జిల్లాలోని పిడుగు రాళ్ల, నరసరావుపేట, సత్తెనపల్లి, వినుకొండ, మాచర్ల, చిలకలూరిపేట పట్టణాల్లో మొత్తం 994 మంది చిరు వ్యాపారులకు క్రెడిట్ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళా చిరు వ్యాపారులు తప్పనిసరిగా ఈ కార్డులకు దరఖాస్తు చేసుకుని, బ్యాంకుల ద్వారా పొందే రుణాలను చిన్న వ్యాపారాల విస్తరణకు వినియోగించి ఆర్థికంగా నిలదొక్కుకో వాలని ఎమ్మెల్యే సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతే లక్ష్యంగా అమలు చేస్తున్న పథకాలు పేద కుటుంబాలకు మద్దతుగా నిలుస్తున్నాయని, ప్రతి మహిళ స్వయం సమృద్ధిగా ఎదగాలన్నదే ప్రభుత్వా ల సంకల్పమని ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుం బం నుండి ఒక మహిళా పారిశ్రామిక వేత్తను తయారుచేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ మురళి, ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ రవికుమార్, యు బి ఐ డిప్యూటీ రిజినల్ మేనేజర్ సోమేశ్వరరావు, స్ట్రీట్ వెండర్ కమిటీ అధ్యక్షులు మీరావలి, మన్నాన్ షరీఫ్, ట్రావెల్స్ కోటి, కూరపాటి శ్రీనివాసరావు, గుత్తా అంకమ్మ చౌదరి, అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా చిరు వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను శుక్రవారం గుంటూరు రూరల్ మండలం లాలు పురం గ్రామంలో గ్రామ పెద్దలు ఉగ్గిరాల ఉదయ చంద్రరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చెరువు కట్ట లైబ్రరీ వద్ద ఏర్పాటుచేసిన నేతాజీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నేతాజీ జనవరి 23, 1897 న జన్మించారు. సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన మహనీయుడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయిందని మాజీ సర్పంచ్ తన్నీరు సత్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సమరౌతు కోటేశ్వరరావు, ఉగ్గిరాల ఉదయ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. స్వీట్లు పంపిణీ చేశారు.



# మంగళగిరి నియోజకవర్గంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



- టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున సేవాకార్యక్రమాలు
- మంత్రి నారా లోకేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నాయకులు
- మంత్రి నారా లోకేష్ పేరు మీద ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు
- ఆశ్రమాల్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు దుస్తులు, పండ్లు పంపిణీ
- పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, విద్యాకానుకలు పంపిణీ



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ టీడీపీ పార్టీకి ఆశాకిరణమని టీడీపీ నాయకులు అన్నారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున సేవాకార్యక్రమాలు చేపట్టారు. మంత్రి నారా లోకేష్ పేరు మీద ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమాల్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, విద్యాకానుకలు పంపిణీ చేశారు. చినకాకాని షైన్ ఆశ్రమంలో టీడీపీ నాయకులు పల్నాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంగళగిరి శివాలయంలో టీడీపీ నాయకులు గోసాల రాఘవ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోగి ఎస్టేట్ లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు, కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు. లక్ష్మి నరసింహకాలనీ శ్రీ సీతారామ స్వామి వారి ఆలయంలో నియోజకవర్గ బీసీ సెల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. తాడిబోయిన మహేష్ యాదవ్ సహకారంతో ఎమ్మెస్సెస్ భవన్ వద్ద ఐదుగురు చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల పంపిణీ చేసి క్యాలెండరును ఆవిష్కరించారు. వీవర్ శాల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఆత్మకూరు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం ఆత్మకూరు గ్రామ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. నవులూరు పాత వాటర్ ట్యాంక్ సెంటర్ లో టీడీపీ నాయకులు మర్రి ఏసుబాబు ఆధ్వర్యంలో 43 కేజీల కేక్ కటింగ్ చేశారు. టిప్పర్ల బజార్ లోని సంజీవని హాస్పిటల్ వద్ద మైనారిటీ సెల్ నాయకులు షేక్ షమీరా ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. పాత మంగళగిరి జీఆర్ స్కూల్ వద్ద టీడీపీ నాయకులు వాకా మాధవరావు ఆధ్వర్యంలో పిల్లలకు పండ్ల పంపిణీ చేశారు. ఎమ్మెస్సెస్ భవన్ లో యువత అధ్యక్షులు వంగర హనుమాన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. పాత బస్ స్టాండ్ సెంటర్ అన్న కాంటీన్ వద్ద టీడీపీ నాయకులు గోవాడ దుర్గారావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఆత్మకూరు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆత్మకూరు గ్రామ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో 2500 మందికి అన్నదానం నిర్వహించారు. ఉండవల్లి చిగురు ఆశ్రమంలో అనాథ పిల్లలకు నోట్ బుక్స్, ఫ్రూట్స్ తో పాటు అన్నదాన కార్యక్రమం టీడీపీ నాయకులు కొల్లి సురేష్ ఆధ్వర్యంలో చేశారు. ఉండవల్లి సెంటర్ నందు టీడీపీ నాయకులు లింగంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో 2 వేల మందికి అన్నదానం చేశారు. దేవిధాం సిల్వర్స్ చల్లా నాగరాజు ఆధ్వర్యంలో మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం వద్ద 2 వేల మందికి అన్నదానం చేశారు. పాత మంగళగిరి శ్రీ చైతన్య వృద్ధాశ్రమం నందు మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని ఆధ్వర్యంలో అన్నదాన చేశారు. నవులూరు షారోను ఆశ్రమంలో టీడీపీ నాయకులు తిరువీధుల సతీష్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు అన్నదానం చేశారు. కాజా అమోదిని అనాథ పిల్లల ఆశ్రమంలో టీడీపీ నాయకులు పల్నాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. నవులూరు పాత వాటర్ ట్యాంక్ సెంటర్ లో టీడీపీ నాయకులు కొల్లి వెంకటరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. తాడేపల్లిలో టీడీపీ నేత కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అన్ని మండల పట్టణ టీడీపీ కార్యాలయాల్లో, గ్రామ, వార్డులలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే మరిన్ని సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు.

# మంగళగిరి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరం

- ముఖ్య అతిథిగా హాజరై రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు
- నియోజకవర్గ వ్యాప్తంగా రక్తదానం చేసిన 654 మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు





**మంగళగిరి మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో నియోజకవర్గానికి చెందిన 654 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు రక్తదాతలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం అభినందనీయమన్నారు. విద్యార్థిగా ఉన్నత చదువులు అభ్యసించడం, హెరిటేజ్ ఫుడ్స్ లో డైరెక్టర్ గా పనిచేయడం, అనంతరం ప్రజల కోసం పనిచేయడానికి రాజకీయాల్లోకి అడుగుపెట్టడం, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం, కార్యకర్తల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఏర్పాటు చేయడం వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలను మంత్రి లోకేశ్ చేపట్టారన్నారు. ఎక్కడా చెక్కుచెదరని విశ్వాసంతో మంగళగిరి ప్రజలకు 27 రకాల సేవలను అందిస్తూ వారికి అనునిత్యం అందుబాటులో ఉంటున్నారన్నారు. అన్న క్యాంటీన్ లు, వైద్య, విద్య, ఉపాధి కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేశ్ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడు ముందుంటూ, మంగళగిరి ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఓడిన చోటే 91 వేల ఓట్ల మెజార్టీతో గెలిచి చరిత్ర నెలకొల్పడం లోకేశ్ కే సాధ్యమైందన్నారు. 3,132 కి.మీ మేర సుదీర్ఘంగా సాగిన యువగళం పాదయాత్రతో పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పునరుత్తేజం తీసుకురావడంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. యువగళం యాత్ర ద్వారా సామాన్యుడి నుంచి బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి 2024 మేనిఫెస్టోలో వాటిని పొందుపర్చిన గొప్ప మానవతావాది నారా లోకేష్ అని కొనియాడారు. దుబాయ్ సహ ఇతర దేశాల్లో చిక్కుకున్న తెలుగు ప్రజలను స్వరాష్ట్రానికి రప్పించడానికి తన వంతు కృషి చేస్తూ, తన సహృదయాన్ని చాటుకుంటున్నారన్నారు. గెలిచిన నాటి నుంచి ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వంలో ఐటీ, విద్యా శాఖ మంత్రి ఎన్నో గొప్ప సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఏపీని ఐటీ హబ్ గా మార్చాలనే గొప్ప సంకల్పంతో ఆయన పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తన తండ్రి, సీఎం చంద్రబాబు బాటలోనే నడుస్తూ రాష్ట్రాభ్యున్నతే లక్ష్యంగా దావోస్ పర్యటనకు వెళ్లి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి విశేష కృషి చేస్తున్నారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా మంత్రి నారా లోకేశ్ గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. 40 ఏళ్ల తర్వాత మంగళగిరిలో టీడీపీ జెండా రెపరెపలాడించడంతో పాటు నేడు మంగళగిరిని అభివృద్ధిలో దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దడం కోసం మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తమ అభిమాన నేత కోసం మంగళగిరి వాసులు పెద్ద ఎత్తున రక్తదాన, సేవా కార్యక్రమాలు చేపట్టడం మరింత మందికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రధాని సమక్షంలో కూచిపూడి నాట్య ప్రదర్శనకు విజ్ఞాన్ విద్యార్థిని ఎంపిక



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఢిల్లీలో నిర్వహించనున్న స్పెషల్ నేషన్ ఇంటిగ్రేషన్ క్యాంప్... ప్రధానమంత్రి ర్యాలీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తరపున కూచిపూడి నాట్య ప్రదర్శన ఇవ్వడానికి విజ్ఞాన్ నిరుల కళాశాల విద్యార్థిని బీరక యశస్వి శుభగాత్రి ఎంపికయ్యారు. ఈ ప్రదర్శనను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో నిర్వహించనున్నారు. యశస్వి ప్రస్తుతం విజ్ఞాన్ నిరుల కళాశాల, బీ.టెక్ ఐటి విభాగం, తృతీయ సంవత్సరం చదువుతున్నారు. ఈ స్థాయికి చేరుకోవడంలో కళాశాల చైర్మన్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక ప్రోత్సాహం, మార్గనిర్దేశం ఎంతో దోహదపడిందని యశస్వి తెలిపారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని రైలుపేటలో, గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను టీ స్టాల్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈమని గ్రామంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలో ఈమని గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పాల్గొన్న పలువురు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తూ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రజలకు అందుబాటులో ఉంటూ, రాష్ట్ర నియోజకవర్గ అభివృద్ధికి ఎన లేని కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్ గ్రామ సర్పంచ్ ఉజ్వల హరిణి శ్రీవాణి, మండల ఉపాధ్యక్షురాలు పసుపులేటి సాయి చైతన్య, పసుపులేటి శ్రీనివాసరావు, దేశం పార్టీ అధ్యక్షురాలు. కేసం నేని శ్రీ అనిత, అంచే మారుతి వరప్రసాద్, కె దేవదాసు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెనుమూలి గ్రామంలో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని పెనుమూలి గ్రామంలో పారిశుధ్య పనులను డిప్యూటీ ఎంపీడీవో కేజీ నెహ్రూ పర్యవేక్షించారు. గ్రామంలో చెత్త చెత్తన్ని రోడ్లపై వేయకుండా కేటాయించిన వాహనాల్లో తరలించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో పెనుమూలి పంచాయతీదెవలప్మెంట్ అధికారి ఊకోటి వెంకటేశ్వర్లు పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త కుటుంబ సభ్యులకు భీమా చెక్కు అందజేత



**వినుకొండ మేజర్ న్యూస్** : వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నందు క్రియాశీలక కార్యకర్తల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుల గాదె వెంకటేశ్వరరావు ,వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శీను రాయల్ వీరు వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త వేలమకన్ని వీరా రాఘవ శర్మ యొక్క చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ తరపున 5లక్షల చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వాలంటీర్ ఇల్లా పోలరాజు, గుంటూరు జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాల కోటేశ్వరరావు,నడిగడ్డ గ్రామ వైస్ ప్రెసిడెంట్ యర్రబోతుల రామకృష్ణ , వినుకొండ ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ తుమ్మ అనిల్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన భావన ఋషి కళ్యాణ మహోత్సవ వేడుకలు



**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం ప్రారంభమైన భద్రావతి సమేత భావన రుషి స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు రెండవ రోజు కలశ స్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పులివాహనంపై కలిశాలను దేవాలయం నుండి బయటకు తీసుకువచ్చి ప్రత్యేకంగా ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా కాళికాదేవి అమ్మవారి నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం యూత్ మరియు పెద్దలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రం నుండి పద్మశాలి సంఘం వారు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఇస్తిమాకు బయల్దేరుతున్న ముస్లిం సోదరులకు వాటర్ బాటిల్స్, ఫ్రూట్స్ అందించిన- మైనార్టీ నాయకులు



**పొన్నూరు, మేజర్ న్యూస్** : కడపలో కొప్పర్తి పారిశ్రామికవాడా సమీపంలో ఈ నెల 23,24,25, మూడు రోజులపాటు జరగనున్న జాతీయ స్థాయి తబ్లిగి జమాతే ఇస్తేమా నిర్వహిస్తున్నారు. దీనికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ముస్లింలు హాజరవుతారు.ఈ సందర్భంగ పొన్నూరు పట్టణం నుండి 3 మండలం నుండి 1 బస్సు బయలుదేరుతుంది ఆ బస్సులో సుమారు 200 మంది ప్రయాణిస్తున్నారు. స్థానిక మర్కస్ మసీదు నుండి ప్రపంచ శాంతి కోసం జరిగే ఈ ఇస్తిమా కు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి అవ్వాలని ప్రార్ధనలు చేసినారు. పొన్నూరు పట్టణా, మండలం నుండి బయలుదేరుతున్న ముస్లిం సోదరులకు. పొన్నూరు శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు పొన్నూరు పట్టణ ప్రముఖ పారిశ్రామికవేతలు పొన్నూరు మైనార్టీ నాయకులు.జానీ బేగ్,అబ్దుల్ ఖదీర్ & బ్రదర్స్ ఆధ్వర్యంలో ఫ్రూట్స్, వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది ఈ ఇస్తిమాకు ప్రభుత్వపరంగా అన్ని వసతులు ఏర్పాట్లు చేసి, 1:25 కోట్లు బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వానికి ముస్లిం పెద్దలు ధన్యవాదాలు తెలియచేశారు.

## పీ.ఎం స్వానిధి క్రెడిట్ కార్డ్ లు, రుణాల చెక్కులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక టౌన్ హాలు నందు పీ.ఎం స్వానిధి క్రెడిట్ కార్డులు, రూ.లక్ష రూపాయల రుణాల చెక్కులను శుక్రవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, ఎస్.బి.ఐ ఆర్.ఎం రవికుమార్, మెప్మా పీ.డీ, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కృతిక శుక్లా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 995 మంది చిరు వ్యాపారులకు స్వానిధి క్రెడిట్ కార్డులు అందజేస్తున్నామ న్నారు. ఏ విధంగా అయితే బ్యాంకు లో స్వానిధి రుణాలు తీసుకుని తిరిగి చెల్లిస్తారో అదే విధంగా ఈ క్రెడిట్ కార్డు ద్వారా స్వీకరిం చిన సొమ్మును మరుసటి నెలలో చెల్లించాల న్నారు. 1000 మంది లబ్ధిదారులకు ఎస్బిఐ, యూనియన్ బ్యాంకుల ద్వారా అందించిన రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు మహిళా సాధికారతే లక్ష్యంగా అమలు చేస్తున్న పథకాలు పేద కుటుంబాలకు మద్దతుగా నిలుస్తున్నా యని, ప్రతి మహిళ స్వయం సమృద్ధిగా ఎదగాల న్నదే ప్రభుత్వాల సంకల్పమన్నారు. ప్రతి కుటుంబం నుండి ఒక మహిళా పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుక లను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కట్ చేసి, పార్టీ కార్యకర్త లకు పంచిపెట్టారు. అనంతరం అమూల్య నర్సింగ్ హోమ్‌కు వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్న రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి మానవ తా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధి, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, అలాగే పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పించడం లో మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నా రని కొనియాడారు.



ముఖ్యంగా విద్యా వ్యవస్థ ను ఆధునిక సాంకేతిక తతో అనుసంధానిస్తూ, ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్లే దిశగా ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధు లు, యువజన విభాగం నాయకులు, మహిళా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మద్యం దుకాణాలు ఇన్స్పెక్షన్



**వినుకొండ మేజర్ న్యూస్:** ఈ రోజు ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మద్యం సీసాలను "ఏపీ ఎక్సైజ్ సురక్ష " యాప్ తో వెరిఫై చేసి పరిశీలించి వివరాలు గుర్తించడం జరిగింది. రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెం లోని తిరుమల వైన్స్, ఆరెపల్లి లోని శ్రీలక్ష్మి వైన్స్ మరియు ఈపూర్ మండలం ఆరెపల్లి ముప్పాళ్ల లోని సెవెనహిల్స్ వైన్స్, ఈపూరు లోని జనతా వైన్స్ లను ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. దీనికి ముందుగా డెకొయ్ ఆపరేషన్ లు చేసి సదరు మద్యం దుకాణాలలొ విక్రయిస్తున్న మద్యం ధరలు నిర్ధారించుకోవడం జరిగింది. మద్యం దుకాణాలు యందు మద్యం అమ్మకాలు"ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్" ద్వారా స్కాన్ చేసి విక్రయించేలా చూడడం జరుగుతుంది. అలాగే గ్రామాలలో నాటు సారాయి మరియు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు ద్వారా చైతన్యం కల్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈపూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈపూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటు సారాయి, కల్తీ మద్యం, నకిలీ మద్యం, గంజాయి తదితర మాదకద్రవ్యాలు మరియు కల్తీ కల్లు గురించి ఎలాంటి సమాచారం వున్నా తమకు తెలుపవలసిందిగా, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, మద్యం దుకాణాల మీద పర్యవేక్షణ కోసం "ఎక్సైజ్ ఐ" యాప్ ద్వారా సిబ్బంది కి విధులు కేటాయించడం జరుగుతుందని, అదేవిధంగా బహిరంగ ప్రదేశాలులో మద్యపానం చేయడం చట్ట రీత్యా నేరము అని, చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని తెలిపారు.

## నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

### – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఆశాకిరణం, దిక్సూచి మంత్రి నారా లోకేష్ జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ సైదా

**నరసరావుపేట మేజర్ న్యూస్:** నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శు క్రవారం నరసరావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన చెసారు. ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ సైదా, ఉమ్మడి పార్టీ నేతలు పాల్గొని ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జానీ సైద మాట్లాడు తూ నారా లోకేష్ యువ గళం పాదయాత్ర రాష్ట్ర దశాదిశను మార్చిందనీ, రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తున్నా యన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు మంత్రి నారా లోకేష్ పరితపిస్తున్నారన్నారు. దావోస్ లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పర్యటన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నా యనీ, లక్షల మందికి ఉద్యోగాలు కల్పించ బోతున్నారన్నారు. ఆయన నాయకత్వంలో మేము ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ నీ బలోపేతం చేస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రాయల శ్రీనివాసరావు, పాటి బండ్ల బాలయ్య, కార్యాలయ కార్యదర్శి గొట్టిపాటి జనార్ధన్ బాబు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు గొర్రెపాటి సుశీల, నాదెండ్ల రూప కల్పన, పల్లం జయశ్రీ , తిరుమలకొండ నరసింహారావు, మహమ్మద్ రఫీ, సైదా వలి తదితరులు పాల్గొన్నారు.

# యాగంటి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుక



**మాచర్ల మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ యాగంటి మల్లికార్జున్ రావు గారు మాచర్ల పట్టణం తన కార్యాలయంలో కేక్ కట్ చేసి యువగళం నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా యాగంటి గారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పెట్టుబడుల సాధనలో అగ్రగామిగా నిలుపుతూ, యువతకు ఉద్యోగ–ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న మీ నాయకత్వం ప్రశంసనీయం తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలు అందరికి కూడా గర్వకారణమని అన్నారు అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా నవ్యాంధ్ర నిర్మాణానికి దూరదృష్టితో పనిచేస్తూ, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్న తీరు స్ఫూర్తిదాయకం అని వెల్లడించారు యువతకు ఆత్మవిశ్వాసాన్ని నింపే యువనేతగా, పార్టీ కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రజా సేవకు పునరంకితమవుతున్న మీ అంకితభావం రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న నాయకుడు లోకేష్ అని కొనియాడారు కార్యకర్తల సంక్షేమం కోసం భారతదేశంలో మొట్ట మొదటి సారిగా పార్టీ సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన ఘనత లోకేష్ దే అని గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తలను తన గుండెల్లో పెట్టుకుని భరోసా కల్పిస్తున్నారు నారా లోకేష్ అని తెలియజేశారు.భగవంతుని ఆశీస్సులతో మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజా సేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని యాగంటి గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విద్యా,ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్ కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలందరూ సురక్షితమైన మంచినీరు త్రాగాలనే ఉద్దేశంతో 9 ఆర్ఓ ప్లాంట్ల ప్రారంభోత్సవం జరిగింది. గుంటూరు రూరల్ మండలం, అడవితక్కెళ్ళపాడు గ్రామం నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ను ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 9 ఆర్ఓ ప్లాంట్లను వారి సొంత నిధులతో ఏర్పాటు చేసిన పంచుమర్తి శివ శేషు, కల్లూరి సాయి అవినాష్ , గుంటుపల్లి కుమారస్వామి, ఇమ్మడి లీలా మల్లేశ్వరరావుకి, గంధం సురేష్ , వాకా సుధాకర్ కి పేరుపేరునా ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ స్మిత పద్మజ, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో ని గల రైలుపేట లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి చుండూరు ఉమామహేశ్వరరావు, బి ప్రసాద్. ఏ వెంకటరావు, కే జోగేంద్ర తదితరులు పాల్గొని పూలమాల లువేసి నివాళులర్పించారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేకును పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తలతో కలిసి కట్ చేశారు.



అనంతరం పాల్గొన్న పలువురు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నార ని, ఐటీ రంగంలో ఉపాధి విద్యా అవకాశాలను విస్తరిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తూ స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా సెంటర్లో గల ఆలయంలో పూజలు నిర్వహించారు పసుపులేటి రవి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్, దేశం పార్టీ అధ్యక్షురాలు కేసం నేని. శ్రీ అనిత, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు గూడూరు వెంకటరావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, మాజీ యార్డు చైర్మన్ కొండ.ప నేని చటర్జీ, పోసాని వెంకట అప్పారావు, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు గార్లపాటి కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షురాలు పసుపులేటి సాయి చైతన్య, పసుపులేటి శ్రీనివాసరావు, గద్దె వాసు, జున్ను ఖాన్, ఈమని గ్రామ సర్పంచ్ ఉజ్వల వాణి, శ్రీ హరిణి, కేసం. నేని వాసు బాబు, యే మి నేని కోటేశ్వరరావు, జున్ను ఖాన్, ఎం. వి. ఎల్. సుజాత. పసుపులేటి పా ల బాబు, కే రవీంద్ర, గ రికా శీను, ఎండి నిజాముద్దీన్,, భూలక్ష్మి, చిరంజీవి, చంటి, బి బాలు, పలువురు కార్యకర్తలు, శ్రీ శక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మగ్దూమ్ కి నివాళులర్పించిన డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని 8 వార్డ్ కి చెందిన షేక్ మగ్దూమ్ అనారోగ్యంతో మరణించిన సంగతి తెలుసుకున్న పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మగ్దూమ్ పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుం బానికి తన యొక్క ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట నరసరావుపేట టౌన్ ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన మానవ జీవన మనుగడకు పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** మెరుగైన మానవ జీవన మనుగడకు పర్యావరణ పరిరక్షణ క్రియాశీలకమని పేరేచర్ల ఇంటెల్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయకుమార్ అన్నారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి 1973లో ప్రకటించిందని అందులో భాగంగా ఇంటెల్ హై స్కూల్ యాజమాన్యం 20వేల మొక్కలు స్వచ్ఛందంగా నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులు అందులో భాగంగా శుక్రవారం 20వేల పలు రకాల రకాల విత్తనాలను మొక్కలుగా మలిచేందుకు వీలుగా, మట్టి ముద్దలుగా తయారు చేస్తున్నామన్నారు గురువారం నాడు ఈ 20 వేల మొక్కలను పేరేచర్ల సమీపంలోని కొండ పరివాహ ప్రాంతంలో నాటనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ మానవాళి చేసే ఎన్నో పనుల వల్ల పర్యావరణం కాలుష్యం చెంది ఎన్నో మార్పులు జరుగుతున్నాయని ప్రపంచం మానవ మనుగడ ప్రమాదంలో ఉందన్నారు. ముఖ్యముగా చెట్లు నరికేయడం వలన, ఈతరం అనేక రకాల సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ప్రస్తుత తరుణంలో చెట్లను నరికే పరిస్థితులను ఆపివేసేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

# సురక్షత నీరు అందించడం ద్వారా ప్రజలను రోగాల బారి నుండి కాపాడవచ్చు

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** సురక్షిత మంచినీరు ప్రజలకు అందించుట ద్వారా చాలావరకు నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్ట వచ్చని గుంటూరు ప్రాంతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జ్యోత్స్న అన్నారు. నల్లపాడు ప్రాంతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శిక్షణా కేంద్రంలో 42 రోజులపాటు ఎల్. హెచ్.వి శిక్షణ పొందుతున్న మహిళ ఆరోగ్య కార్యకర్తలను శుక్రవారం మేడికొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా కేంద్రమునకు తీసుకుని వెళ్లి రక్షిత మంచినీరు వివిధ దశలలో నీరు శుద్ధి జరిగే విధానం గురించి వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సురక్షిత నీరు తాగ కపోవడం వలన సీజనల్ వ్యాధులైన కలరా మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు ప్రభలుతాయని ప్రతి ఒక్కరు సురక్షిత నీటిని తాగి రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు.గ్రామ ప్రజలకు త్రాగునీటి వలన కలుగు ప్రయోజనాలు పై అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్.సి.వైద్యాధికారి డా.అనిరుద్,శిక్షణా కేంద్ర బోధనా సిబ్బంది డాక్టర్. భాస్కరరావు, సిహెచ్. నాగేశ్వరరావు వి.వి శ్రీరామ మూర్తి, డి. యర్రం రెడ్డి, డి. చింతారావు బాబు, జి. రేణుక, పిహెచ్సి సి.హెచ్.ఓ కె.వి. రమణారావు మరియు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**గుంటూరు కల్చరల్ మేజర్ న్యూస్ :** ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గుంటూరు నగరంలో గుజ్జనగుండ్ల, పాత గుంటూరు ప్రాంతాలలో జెండా ఆవిష్కరణలు జరిగాయి సీనియర్ నాయకులు హైమావతి, శివమ్మ జండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్. అరుణ మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు మహానగరంలో ఈ మహాసభలు జరుగుతాయని ముందు రోజు మహిళలతో భారీ ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందని, మూడు రోజులు పాటు దేశవ్యాప్తంగా మహిళల సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహిస్తున్నటువంటి ప్రతినిధులు సభ జరుగుతుందని మహిళల సమస్యలపై చర్చలు, తీర్మానాలు జరుగుతాయని అన్నారు. ఈ మహాసభలో గడిచిన మూడు సంవత్సరాలు జరిగిన ఉద్యమాలు పోరాటాలు పై సమీక్షలు జరిపి పోరాటాలకు రూపకల్పన చేయటానికి ఈ మహాసభ వేదిక కానుంది అని అన్నారు నాలుగు రోజులపాటు జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి ఏ. కళ్యాణి, ఎస్కే షకీలా, కే. అనురాధ, ఎస్ పద్మ, లీల శ్రామిక నగర్ మహిళలు శివమ్మ నందిని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ టియు ఆధ్వర్యంలో ఎంఈఓలకు సన్మానం

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** మేడికొండూరు మండల ఎస్ టి యు ఆధ్వర్యంలో నూతనంగా మండల విద్యాశాఖ అధికారులుగా బాధ్యతలు స్వీకరించిన జె. ఏసు రత్నం, షేక్ అబ్దుల్ అలీమ్ సన్మాన కార్యక్రమం మండల విద్యాశాఖ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా వీరురువురిని దుశ్శ లువాతో ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి అభివృద్ధికి కృషి చేయాలని ఎస్ టి యు సంఘం సభ్యులు జోజప్ప కోరారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు శివరామయ్య, సుబ్బారావు, బండి శీను, మల్లేశ్వరరావు, కొండలరావు లింగయ్య,అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ లో సామూహిక అక్షరాభ్యాసం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల సత్తెనపల్లి నందు వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమములో వేదపండితులు, బ్రహ్మశ్రీ గోపిశర్మ విద్యాధిదేవత సరస్వతీ దేవి హోమం, పూజ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కాలభైరవ పీఠాధిపతి పూజ్యశ్రీ కాలభైరవస్వామీజీ ఆశీర్వచన పూర్వక ప్రసంగిస్తూ చదువులతల్లి, సకల విద్యాస్వరూపిణి సరస్వతీమాత కృప చిన్నారులందరి మీద పరిపూర్ణంగా ఉండాలని ప్రార్థిస్తూ, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శిశుమందిర్ పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్, స్థానిక విద్యాలయ అధ్యక్షులు దేవరశెట్టి రవికుమార్, కార్యదర్శి చలువాది సత్యనారాయణ, కమిటీ సభ్యులు హరికుమార్, రాంబాబు, కార్యకర్తలు అబ్బూరి సత్యనారాయణ, తొమ్మండ్రు సత్యనారాయణ, న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, విద్వత్ కమిటీ సభ్యులు వద్దినేని శ్రీనివాసరావు, ఆచార్యబృందము పాల్గొన్నారు.

# జన్మ దిన వేడుకలను పక్కన పెట్టి రాష్ట్రం కోసం దావోస్ పర్యటనలో మంత్రి లోకేష్



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** 20 లక్షల ఉద్యోగాల కల్పన ఇచ్చిన హామీ అమలు కోసం రెండేళ్లుగా తన జన్మదిన వేడుకలను జరుపుకోకుండా దావోస్ లో ప్రపంచ పెట్టుబడుల సుమ్మిట్లో రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ ద్వారా నిరుద్యోగ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నారా లోకేష్ అని గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు,జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అన్నారు.యువనేత రాష్ట్ర విద్య,ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో బ్రాడీపేట 2/13 లోని జీడీసీసీ బ్యాంకు వెనకాల గల సాయి దీనజన సేవ సమితి అనాధాశ్రమంలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, ప్యాడ్లు,పెన్నులతో కూడిన కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు దివ్యంగులతో కేకు కోపించిన అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు,ప్యాడ్లు,పెన్నులతో కూడిన కిట్ల పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు, తెలుగుమహిళ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గున్నారు.

# కుమార్ పంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఈశ్వర్ కళాశాల పరస్పర ఒప్పందం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తో కుమార్ పంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ తెనాలి వారు పరస్పర ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి నాగమల్లేశ్వర రావు తెలియచేశారు. ఈ పరస్పర ఒప్పంద కార్యక్రమంలో భాగంగా ఒప్పంద పత్రాన్ని కుమార్ పంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ తెనాలి డైరెక్టర్ కృష్ణ కుమార్, ఈశ్వర్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డా షేక్. మస్తాన్ షరీఫ్ కి అందించడం జరిగింది. ఈ పరస్పర ఒప్పందం వలన విద్యార్థులు ఇంటర్న్'షిప్ మరియు అప్రెంటీస్ చేసేం దుకు శ్రీ లక్ష్మీ గణపతి ఇంజనీరింగ్ వర్క్స్ (కుమార్ పంప్స్) లో అవకాశాలు కలుగుతాయని, అధ్యాప కులు పరిశోధన చేసేందుకు వీలు కలుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ కళాశాల ప్రిన్సిపల్ డా.జి నాగ మల్లేశ్వర రావు తెలిపారు. ఈశ్వర్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్. మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ ఈ ఎం.ఓ.యు వలన విద్యార్డులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ డంతో పాటుగా, కుమార్ పంప్స్ స్టాఫ్ కి అవసరమయిన సాఫ్ట్ మరియు టెక్నికల్ స్కిల్స్'ని తమ కళాశాలలో అందిస్తామని పేర్కొన్నారు. తమ కళాశాలలోని 158 మంది డిప్లొమా విద్యార్డులకు కుమార్ పంప్స్ నందు పారిశ్రామిక క్షేత్ర సందర్శన చేసుకునే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజే సారు. ఈ పరస్పర ఒప్పంద కార్యక్రమంలో కుమార్ పంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ తెనాలి యాజమాన్యం, ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ పాల్గొన్నారు.

# అనధికార లే ఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరణకు దరఖాస్తులు ఆహ్వానం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో జూన్ 30, 2025 లోపు ఏర్పాటైన అనధికార, అక్రమ లే ఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి దరఖాస్తులు అందించడానికి మరో 3 నెలలు కాలపరిమితిని రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఆర్టీ నం.49 ద్వారా పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, అర్హత కలిగిన ప్లాట్ల కొనుగోలుదారులు, లే అవుట్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని అనధికార లే అవుట్ లను ప్రణాళిక చట్రంలోకి తీసుకురావడం కోసం, ప్రణాళికా బద్ధమైన పట్టణ వృద్ధిని నిర్ధారించడమనే లక్ష్యాన్ని సాధించడానికి ఎల్ఆర్ఎస్ పథకం అమలుకు దరఖాస్తులను అందించడానికి ఈ ఏడాది ఏప్రిల్ 23 వరకు గడువుని ప్రభుత్వం పొడిగించిందని తెలిపారు. కనుక గుంటూరు నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు అనంతరం అనధికార లే అవుట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది: ఎమ్మెల్యే



**కారంపూడి మేజర్ న్యూస్ :** పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తూఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం కారంపూడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన పలు రకాల ఉత్పత్తులను పాడి రైతులకు అందించే పోషకాలను మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతుల కోసం ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను చేపట్టిన విషయం అందరికి తెలిసిందే అన్నారు. ఇంకా రైతుల కోసం సాంకేతిక పరిజ్ఞానంతో రైతుల కోసం ఇంకా పనిముట్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారంపూడిలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**కారంపూడి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రథసారథి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కారంపూడి మండల కేంద్రంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్ వద్ద రెండు రెండు వందల మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రజాసేవలో లోకేష్ ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాలుగోన్నారు.

## ఘనంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు వేడుకలు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల నియోజకవర్గం శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ 43వ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించి తదనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల శ్రీ సాయి వృద్ధాశ్రమములోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, మహిళలు, కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు..

## క్రీడాకారుడికి చేయూత



**మంగళగిరి మేజర్ న్యూస్:** భారత అండర్ 18 సాఫ్ట్ టెన్నిస్ జట్టుకు ఎంపికైన క్రీడాకారుడికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ చేయూతను అందించారు. ఈ మేరకు మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం ఎన్టిఆర్ జిల్లాకు చెందిన ముత్యాల రేవంత్ కు 25వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ భారత జట్టుకు ఎంపికైన రేవంత్ భారత్ తరుపున అంతర్జాతీయ టోర్నమెంట్కు వెళ్లేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. యువక్రీడాకారుడు దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని పోగొట్టుకోకూడదనే మానవతా దృక్పథంతో స్పందించి ఈ సహాయాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. రేవంత్ దేశానికి పేరు తీసుకువచ్చి అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



దాచేపల్లి, మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యా శాఖ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు పల్నాడు జిల్లా దాచేపల్లి లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని నారాయణపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువనేత నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను తెలుగు దేశం,జనసేన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నారా లోకేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ నాయకులు ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు. రాష్ట్ర విద్యా శాఖ, ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను పరిగెత్తిస్తున్న యువ నాయకుడు నారా లోకేష్ రాబోయే రోజుల్లో రాష్ట్రానికి దిక్సూచి గా ఉంటారని పలువురు తెలుగు దేశం నాయకులు ఆకాంక్షించారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం లో అనేక బహుళ జాతి కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయని అది ఒక్క లోకేష్, కూటమి ప్రభుత్వం లోనే సాధ్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ భారతి బద్రీ,డిసి ఛైర్మన్ పగడాల భాస్కరరావు, సొసైటీ అధ్యక్షులు తంగెళ్ళ శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు తోట వెంకటేశ్వర్లు, నర్రా పుల్లయ్య, వేముల తిరుమల కుమార్,మునగా నిమ్మయ్య, షేక్ వలి, ఐనాల శ్రీ రాములు,కోరిమెళ్ళ సైదయ్య,జనసేన నాయకులు పాముల కిషోర్,నలబోతుల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పానకాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పానకాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నూతనంగా నియమితులైన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవస్థాన ప్రాంగణంలో ఈఓ సునీల్ కుమార్ సమక్షంలో ధర్మకర్తల మండలి సభ్యులు దామర్ల నాగలక్ష్మి, మల్లాది వేదవతి, బళ్ళ ఉమా మహేశ్వరరావు, భీమవరపు శేషి రెడ్డి, మాజేటి కృష్ణ కుమారి, మేకల మోహనరావు, పేరం లీలావతి, కొక్కెరపాటి పూర్ణచంద్రరావు, గుర్రపుశాల శ్రీ లక్ష్మి, చెల్లూరి వీర వెంకట సత్యనారాయణ, తుల్లిమిల్లి రామ కృష్ణ, రుద్రుడు త్రిశూల ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం నూతన పాలకమండలి సభ్యులు సాంప్రదాయబద్ధంగా స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో పాలకమండలి సభ్యులు చురుకుగా పాల్గొని భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ఈవో కోగంటి సునీల్ కుమార్ కోరారు కోరారు. ఏపిఎంఎస్ ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఉత్సవాలు, రద్దీ సమయాలు, పవిత్రోత్సవాలు వంటి సందర్భాల్లో భక్తులకు మరిన్ని సౌకర్యాలు, సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వామివారి కృపా కటాక్షాలు పాలకమండలి సభ్యులపై, నియోజకవర్గ ప్రజలపై, భక్తులపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ సంకల్పానికి అనుగుణంగా, నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఈ ప్రాచీన దేవాలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని తెలిపారు. దేశంలోనే ప్రసిద్ధి గాంచిన ఈ దేవాలయ కీర్తిప్రతిష్టలు మరింత ప్రతిష్టాత్మకంగా ఎదిగేలా, స్వామి వారి సేవలో నిమగ్నమై, స్థానిక శాసనసభ్యులు లోకేష్ , కూటమి ప్రభుత్వ అధిష్టానం మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ భక్తులకు గౌరవప్రదమైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ప్రాచీన దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మికసాంస్కృతిక వారసత్వాన్ని కాపాడాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని, అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణతో పాటు ఆలయాల పవిత్రతను కాపాడుతూ ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి జరగాలని భావిస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేదపండితులు, ధర్మకర్తల కుటుంబసభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వేమవరంలో పట్టపగలు చోరీ



**మాచవరం, మేజర్ న్యూస్ :** ఇంట్లో ఎవరూ లేరు సమయం చూసి పట్ట పగలే చోరీకి పాల్పడిన సంఘటన మాచవరం మండలం లోని వేమవరం గ్రామంలో శుక్రవారం జరిగింది. సంఘటన సంబంధించి బాధితుడు గుర్రం గురువారెడ్డి తెలిపిన వివరాల మేరకు... రోజు మాదిరిగానే పొలం పనులకు ఇంట్లో మహిళలు వెళ్లారు, గురువారెడ్డి పిడుగురాళ్ల పట్టణంలో పనిపై వెళ్ళాడు మధ్యాహ్న సమయంలో ఇంట్లో ఎవరు లేని గమనించి దుండగులు ఇంటి వెనకవైపు నుంచి దూరి ఇంట్లో బీరువా పగలగొట్టి బీరువాలో ఉన్న 64 గ్రాముల బంగారు వస్తువులు తోపాటు రెండు లక్షల నగదును దొంగలించారు. నల్లపూసల గొలుసు 1 చంద్రహారం ఒకటి బంగారం వస్తువులు దొంగతనం గురయ్యారు వీటి విలువ సుమారు 9: 50 లక్షలు ఉంటుందని నగదు రెండు లక్షలు మొత్తం సుమారు 11: 50 లక్షలు దొంగతనానికి గురైనట్లు బాధితులు తెలిపారు. బాధితుడు మాచవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు స్థానిక పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలిస్తున్నారు.

## ఉచిత శిశు ఆధార్ శిబిరానికి విశేష స్పందన



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరి రాజీవ్ గృహకల్ప రోడ్డులోని లియో కమ్యూనికేషన్స్ వద్ద శుక్రవారం నిర్వహించిన ఉచిత శిశు ఆధార్ శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళగిరి పట్టణం, మండల పరిధిలోని గ్రామాలతోపాటు రాజధాని గ్రామాల నుంచి ప్రజలు విచ్చేసి ఐదు సంవత్సరాల లోపు తమ పిల్లలకు ఆధార్ తీయించుకున్నారు. పలువురు తమ ఆధార్ తో ఫోన్ నంబర్లను లింక్ చేయించుకున్నారు. జర్నలిస్టులు నాయుడు నాగరాజు, దామర్ల అన్వేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో ఆధార్ సెంటర్ నిర్వాహకులు కుమ్మరి అనిల్ కుమార్ సుమారు 30 మంది పిల్లలకు శిశు ఆధార్ నమోదు చేశారు.

## బీరువా బహూకరణ కార్యక్రమం..



**పిడుగురాళ్ల,మేజర్ న్యూస్:-** పట్టణంలోని లెనిన్ నగర్ 32వ వార్డు నందు గల కార్డ్స్ స్కూలు(స్వచ్ఛంద సంస్థ) యాజమాన్యం స్టేషనరీ పెట్టుకోడానికి ఇబ్బందిగా ఉందని 20వ ఇంచార్జ్ గోళ్ల కిరణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే కిరణ్ స్పందించి బీరువాని బహూకరించటం జరిగింది. ఈ కార్యక్రమం బీరువాని మున్సిపల్ చైర్మన్ కొత్త చిన్న వెంకట సుబ్బారావు, సొసైటీ చైర్మన్ వడ్డవల్లి సర్వేశ్వరావు చేతుల మీదగా అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, గురజాల నియోజకవర్గ అధికార ప్రతినిధి క్లస్టర్ ఇంచార్జ్ వడ్డవల్లి సాంబశివరావు, టీడీపీ సీనియర్ నాయకులు బొల్లా శ్రీనివాసరావు,13వ వార్డు ఇంచార్జి సుతారు నాగమల్లేశ్వరరావు, పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యడవల్లి కొండలు గౌడ్, 5వ వార్డు ఇంచార్జి కందిమళ్ల శ్రీనివాసరావు, 26వ వార్డు ఇంచార్జ్ కార్ సైదా,32వ వార్డు ఇన్చార్జి ఖాసీం, 16వ వార్డు ఇంచార్జి జమ్మిశెట్టి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## సాయి వృద్ధాశ్రమంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు -దియ్యా శ్రీను



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పిడుగురాళ్ల పట్టణం బస్టాండ్ సమీపంలో ఉన్న సాయి వృద్ధాశ్రమం నందు కేక్ కట్ చేసి,వృద్ధులకు పండ్లు,అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా కూటమి నాయకులు మాట్లాడుతు ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి 43వ పుట్టినరోజు వేడుకలు సాయి వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని,నిరుపేదలు,వృద్ధులు,అభాగ్యుల ఆకలిని తీర్చే సేవ కార్యక్రమాలు చేయ్యడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి,ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# తండ్రికి తగ్గ తనయుడు మంత్రి లోకేష్ : రామిశెట్టి సైదారావు నాయుడు

## – మాచర్లలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు
## – కూటమి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్

**మాచర్ల మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు తగ్గ తనయుడు మంత్రి నారా లోకేష్ అని మాచర్ల మండలం క్లస్టర్ ఇంచార్జ్ రామిశెట్టి సైదారావు నాయుడు అన్నారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామిశెట్టి సైదారావు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ తండ్రి సీఎం చంద్రబాబు మార్గదర్శకంలో నడుస్తూ విద్య, ఐటీ శాఖలలో పెను మార్పులు తీసుకువచ్చారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా డీఎస్సీని ఇచ్చిన మాట ప్రకారం నిర్వహించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ప్రతి సంవత్సరం డీఎస్సీని నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుందన్నారు. అలాగే రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు విదేశాలకు వెళ్లి రాష్ట్ర ప్రాముఖ్యతను, ఆవశ్యకతను తెలిపి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. అలాగే నియోజకవర్గం పల్నాటి పులి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో



అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. 20 సంవత్సరాలు వెనుకబడిన పల్నాడు ప్రాంతాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముందుకు నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దృష్టికి నియోజకవర్గ అవసరతను తీసుకువెళ్లి భారీగా నిధులు కేటాయించేలా కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో నారా లోకేష్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సింగారెడ్డి సుధాకర్ రెడ్డి, కూనిశెట్టి రామకృష్ణ, గాలి చంద్రశేఖర్, గన్నెబోయిన వెంకటేష్ యాదవ్, గాలి గణేష్, కొండ హుసేన్ యాదవ్, నజూర్ యాదవ్, ఎస్సీ బూత్ కన్వీనర్ దశరథ్ రామ్, చవ్వాకుల శంకర్, సాయిబోయిన మోహన్ రావు యాదవ్, వేముల రాముడు, లక్ష్మణుడు, వీర్ల నాగరాజు పలువురు పాల్గొన్నారు.

# చిప్స్ కళాశాలలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** చెబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్(చిప్స్) నందు రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ఇన్నోవేట్ ఫార్మా 2026 "ఎమర్జింగ్ ఇన్నోవేషన్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ డ్రగ్ డిస్కవరీ" శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ రెండవరోజు కార్యక్రమానికి డా. ఎస్. విద్యాధర, ప్రిన్సిపాల్, స్వాగతం పలికారు. కార్యదర్శి డా. సి. ఎన్. శ్రీనివాస్, కోశాధికారి ఆర్. గోపాలకృష్ణ, శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల అధ్యక్షులు డా. ఆర్. శ్రీనివాస్, అధ్యక్షత వహించిన ఈ సదస్సు కు డా. కె. ఆర్. ఎస్. సాంబశివరావు, మంగళాయతన్ యూనివర్సిటీ, జబల్పూర్ వైస్–చాన్సలర్, ముఖ్య అతిథిగా పాల్గొని, కృత్రిమ మేధస్సు, బయోటెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతికతలను ఔషధ పరిశోధనలో సమన్వయం చేయడం అవసరమని అన్నారు. భారతదేశం ప్రపంచ ఔషధ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు ఆసుపత్రులలో వైద్యులతో కలిసి రోగులకు సరైన మందుల మోతాదును సూచించే క్లినికల్ ఫార్మసిస్ట్లుగా రాణించవచ్చు. నూతన ఔషదాల రూపకల్పన మరియు పరిశోధనలలో శాస్త్రవేత్తలుగా స్థిరపడవచ్చు" అని ఉద్ఘాటించారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన చాణక్య ఎడ్యుకేషనల్ హబ్ వ్యవస్థాపకులు మరియు సి ఈ ఓ డా. వెంకట్ ఇక్కుర్తి చిప్స్ కళాశాల ప్రయత్నాలను ప్రశంసించారు. కార్యక్రమానికి విశిష్ట అతిధిగా విచ్చేసిన ఏ పి పి పి సి ఎమ్ ఏ అధ్యక్షులు డా టి వి నారాయణ మాట్లాడుతూ "విద్యార్థిని విద్యార్థులు ఓపికతో ఉండాలని, ఉన్నత స్థానాలను సాధించాలని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర టెక్నాలజీస్ ద్వారా ఎంతో నేర్చుకోవాలని, అలాగే వ్యాక్సిన్ లో ఇండియా ఎంతో ముందంజలో ఉంది అని ప్రపంచానికి ఒక దారి చూపింది" అని చెప్పారు. కార్యక్రమానికి డా. ఎస్. విద్యాధర, ప్రిన్సిపాల్, స్వాగతం




పలికారు. కార్యదర్శి డా. సి. ఎన్. శ్రీనివాస్, కోశాధికారి శ్రీ ఆర్. గోపాలకృష్ణ,, తమ శుభాకాంక్షలు తెలియజేశారు.సదస్సులో కొత్త ఔషధ పంపిణీ విధానాలు, ఫార్మాస్యూటికల్ బయోటెక్నాలజీ అభివృద్ధులు వంటి అంశాలపై పత్రాలు సమర్పించబడ్డాయి. దేశీయ, అంతర్జాతీయ స్థాయి పరిశోధకులు పాల్గొని తమ వైజ్ఞానిక ఆలోచనలను ప్రజెంటేషన్స్ ద్వారా విశదపరచడం జరిగినది. సదస్సులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఈ పోస్టర్, ఓరల్ పోస్టర్ కాంపిటీషన్స్ నిర్వహించటం జరిగింది. అంతేకాకుండా ఇందులో భాగంగా నృత్య పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ, ఓరల్ పోస్టర్ కాంపిటీషన్స్ లో ప్రథమ స్థానం గెలుపొందిన 10 మందికి కరపత్రాలతో పాటు రెండు వేల రూపాయలు, ద్వితీయ స్థానం లో ఉన్న వారికి ఒక వేయి రూపాయల నగదు, ప్రశంసాపత్రాలను అందచేయటం జరిగింది. అలాగే నృత్య పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ స్థానంలో వారికి అయిదు వేలు, ద్వితీయ స్థానంలో వారికి మూడు వేల రూపాయలు తో పాటు మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను అందచేయటం జరిగింది. ఈ వాలెడిక్టరీ కార్యక్రమం సర్టిఫికెట్ల ప్రదానం, కృతజ్ఞతా ప్రసంగంతో విజయవంతం గా ముగిసింది.

## వినుకొండలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కార్యాలయంలో శుక్రవారం భారీగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పిలుపు మేరకు నియోజవర్గంలోని యువత భారీగా శిబిరానికి తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన 43 కేజీల భారీ కేకును టిడిపి నాయకులు కట్ చేసి యువ నేత లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చీఫ్ విప్ జీవి సూచన మేరకు వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. వినుకొండ మండలం విఠం రాజు పల్లి గ్రామంలో బధిరుల పాఠశాల నందు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లెజెండరీ రక్తదాన శిబిరానికి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువ కెరటం నారా లోకేష్ బాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. యువ గళం పాదయాత్రతో టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొట్టమొదటి నాయకుడు నారా లోకేష్ బాబు అని కొనియాడారు. యువ గళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న యువ నాయకుడు లోకేష్ మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కిన మల్లికార్జునరావు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళ పల్లి గ్రామంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

విగ్రహాలకు పూలమాలలు వేస్తున్న.... అంబటి మురళి కృష్ణ



**పొన్నూరు మేజర్ న్యూస్ :** నేతాజీ సుభాస్ చంద్ర బోస్ జయంతిని పురస్కరించుకొని పొన్నూరు మండలం మామిళ్ల పల్లి గ్రామంలో గ్రామ ప్రజలు, నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబటి మురళి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మహాత్మా గాంధీ,నేతాజీ సుభాస్ చంద్ర బోస్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అంబటి మురళి కృష్ణ మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలకు సుభాష్ చంద్రబోస్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 23న భారతదేశం మొత్తం ఒక గొప్ప నాయకుడిని గుర్తు చేసుకుంటుందన్నారు.. ఆయన మామూలు వ్యక్తి కాదు. బ్రిటీషర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీరుడు. శాంతి వల్ల స్వాతంత్ర్యం రాదని, మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని దేశ ప్రజలకు రణరంగం వైపు నడిపిన ధీశాలి. సుభాష్ చంద్రబోస్, మనం ప్రేమగా పిలుచుకునే పేరు నేతాజీ అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్నే అంకితం చేసిన ఈ మహానాయకుడి జయంతి. నేడు నేతాజి త్యాగాలు, ధైర్యం, ఆలోచనల గురించి యువత తప్పకుండా తెలుసుకోవాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యకుడు చింతలపూడి. మురళి కృష్ణ, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు పిచ్చి రెడ్డి, పెన్షనర్స్ నియోజక వర్గ అధ్యకులు అక్కిరెడ్డి, గ్రామ సర్పంచి బుడే, గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్ల పూడి శ్యామ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంలో వినుకొండ స్టేట్ ఫస్ట్

**వినుకొండ మేకింగ్ న్యూస్ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు సందర్భంగా వినుకొండ చీఫ్ విప్ కార్యాలయంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపుమేరకు వినుకొండ నియోజకవర్గంలోని యువత పెద్ద సంఖ్యలో శిబిరానికి తరలివచ్చి రక్తదానం చేశారు. ఉదయం10:00 నుండి సాయంత్రం 5:00 వరకు కొనసాగిన శిబిరంలో 563 మంది యువకులు రక్తదానం చేయటం చేయటంతో వినుకొండ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తన పిలుపు అందుకొని రక్తదానం చేసిన యువతకు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** మేడికొండూరు పరిధిలోని జోసీల్ కంపెనీ సమీపంలో ఈనెల 21 తేదీన చోటు చేసుకున్న ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మేడికొండూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నరసరావుపేట మండలం గురవాయిపాలెం గ్రామానికి చెందిన మన్నం రాజేష్ కుమార్ శ్రీ చైతన్య కాలేజ్ నరసరావుపేట నందు సెకండ్ ఇంటర్ చదువుతున్నాడు. ఈనెల 21 తేదీ బైక్ పై పేరేచర్ల వైపు వస్తున్న సమయంలో, గుర్తుతెలియని నంబర్ లేని ట్రాక్టర్ ఢీకొట్టి నరసరావుపేట వైపు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో మన్నం రాజేష్ కుమార్ కు తీవ్రమైన గాయాలు తగలగా, అతడిని అంబులెన్స్ ద్వారా జీజీహెచ్ గుంటూరు కు తరలించి చికిత్స అందించారు.

## తెల్ల జొన్న పైరును పరిశీలించిన లాం ఫారం శాస్త్రవేత్తలు



**పొన్నూరు,మేజర్ న్యూస్ :** పొన్నూరు మండలము వెల్లలూరు గ్రామము నందు తెల్లజొన్న పైరును లాంఫారం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ దయానాగ్రీస్ , పొన్నూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రామకోటేశ్వరి , గుంటూరు జిల్లా డిఆర్సి వ్యవసాయ అధికారి రాజవంశీ పరిశీలించినారు. ఈ సందర్భముగా శాస్త్రవేత్త మాట్లాడుతూ జొన్నపైరులో కాండం తొలిచు పురుగు( మొవ్వ పురుగు ) కనిపించుచున్నదని గమనించి రైతులు కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరాకు 3-4 న్రెస్త లు మొవ్వ సుడులలో వేయాలని సూచించారు . ప్రస్తుత వాతావరణం పరిస్థితులు విభిన్నముగా వున్నందున పైరు ఎదుగుదల సక్రమముగా లేదని దీనిని గమనించి సూక్ష్మ పోషకాలు కలిగిన న్యూట్రియింట్ మిక్చర్స్ ను పిచికారి చేయవలెను. అధికముగా నత్రజని ఎరువులు వినియోగించరాదని దీనివలన భూసారము పాడవుతుందని రైతులు గమనించి ఎకరాకు సిఫార్సు మేరకు మాత్రమే రసాయనిక ఎరువులు వినియోగించవలెనని తెలిపారు.. జొన్న పైరులో ఎకరాకు 50 న్రెస్త ణూరా + 100 కేజీలు యూరియా మాత్రమే వినియోగించవలెనని సూచించినారు. ఈ కార్యక్రమములో వెల్లలూరు గ్రామ రైతులు, నీటి సంఘాల డిసి చైర్మన్ గణిపిశెట్టి రామకృష్ణ , వ్యవసాయ విస్తరణ అధికారి గ్రేడ్ 1 ఐ శ్రీకాంత్, వి ఏ ఏ భావన, ఎంపీ ఈవో ఎస్ సురేష్ బాబు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# లోకేష్ జన్మదినం సందర్భంగా రుస్తుం బాబు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక 39వ డివిజన్ పరిధిలో టిడిపి మైనారిటీ నేత షేక్ రుస్తుం బాబు ఆధ్వర్యంలో సుదర్శన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను, కళ్ళజోళ్లను రుస్తుం బాబు చేతుల మీదగా అందజేశారు. తొలిత నారా లోకేష్ జన్మదిన కేకును రుస్తుంబాబు కట్ చేశారు. ఈ సందర్భంగా రుస్తుం బాబు మాట్లాడుతూ యువ కెరటం నారా లోకేష్ బాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. యువ గళం పాదయాత్రతో టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొట్టమొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువ గళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న యువ నాయకుడు లోకేష్ మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిడిపి అధ్యక్షుడు,క్లస్టర్ ఇన్చార్జీలు,టిడిపి అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన సందర్భంగా వీరాచారి ఆధ్వర్యంలో రక్తదానం చేసిన విశ్వబ్రాహ్మణ



**వినుకొండ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ జన్మదిన శుభ సందర్భంగా గా ఈ రోజు వినుకొండ శాసనసభ్యులు చీఫ్ విప్. జీవి ఆంజనేయులు కార్యాలయం లో జరిగిన జన్మదిన వేడుకల్లో భారీ రక్తదాన కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి ఆధ్వర్యం లో తలార్లపల్లి గ్రామం నుంచి 10 మంది కార్యకర్తలతో రక్తదానం చేయించడం జరిగింది ఆర్ ఎమ్ పి, పి ఎమ్ పి అసోసియేషన్ తరుపున రక్తదాన కార్యక్రమంలో వైద్యపరమైన సేవలు అందించడం జరిగింది.